TIMES OF VARTHA (31-08-24)MAA_times of varha main (13-2).qxd 8/31/2024 5:55 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 31- ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 35 | పేజీలు 08 | వెల : 6/-


## ఆధారాలు చూశాకే కూల్చివేత చర్యలు

### హైడ్రాకు హైకోర్టు ఆదేశం



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొంౖరాముల (వెంకటాపూర్)లోని నాదం చెరువు ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌లోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన గాయత్రి ఎడ్యుకేషనల్ సొసైటీ, అనురాగ్ యూనివర్సిటీలకు చెందిన నిర్మాణాల కూల్చివేత చర్యలు చట్ట నిబంధనలకు లోబడే ఉండాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని వివరాల ఆధారాలను పిటిషనర్లకు అందజేయాలని, ఆపై వాళ్ల నుంచి వివరణ తీసుకోవాలని, ఆ తర్వాతే చర్యలు చట్ట ప్రకారం ఉండాలని ఆదేశించింది. తమ విద్యా సంస్థల కూల్చివేయకుండా ఆదేశాలివ్వాలంటూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం జస్టిస్ వినోద్‌కుమార్ విచారించి పైవిధంగా హైడ్రా, ప్రభుత్వాలను ఆదేశించారు. చర్యలు చట్ట ప్రకారమే ఉంటాయన్న ప్రభుత్వ హామీకి అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేశారు. చట్టప్రకారం చర్యలు చేపడతామన్న ప్రభుత్వ హామీని రికార్డు చేసి పిటిషన్‌పై విచారణను మూసేశారు.

## తెలంగాణను మరో బుల్డోజర్ రాజ్యం కానివ్వొద్దు





- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు కేటీఆర్ విజ్ఞప్తి
- రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించండి
- మల్లికార్జున ఖర్గేకు కేటీఆర్ విజ్ఞప్తి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** తెలంగాణను మరో బుల్డోజర్ రాజ్యం కానివ్వొద్దని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించాలంటూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం 'ఎక్స్' వేదికగా విజ్ఞప్తి చేశారు. 'ఒకరి ఇంటిని కూల్చి వారి కుటుంబాన్ని నిరాశ్రయులను చేయడం అమానవీయం, అన్యాయమని గతంలో మీరే అన్నారు. ఇప్పుడు తెలంగాణలో కూడా పేదల ఇళ్లను అదే విధంగా కూల్చేస్తూ వారిని నిరాశ్రయులను చేస్తున్నారు. దీనికి మీ సమాధానం ఏమిటి?' అంటూ ఖర్గేను కేటీఆర్ ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ పట్టణంలో ప్రభుత్వం కూల్చేసిన 75 కుటుంబాల ఇళ్లలో 25 కుటుంబాలు వికలాంగులకు చెందినవేనని ఆయనపేర్కొన్నారు.

## కబ్జాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించం



- మేడిగడ్డ కూలడం దుఃఖపూరితం
- సుందిళ్ళ, అన్నారం ప్రాజెక్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకం?
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన మేరకే హైదరాబాద్ మూసి ప్రక్షాళన పనులు
- భవిష్యత్తులో భువనగిరికి దేవాదుల ప్రాజెక్టు నుండి సాగునీరు అందిస్తాం
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి కాలువలను పూర్తి చేసి సస్యశ్యామలం చేస్తా
- రాష్ట్ర నీటి పారుదల శాఖ, సివిల్ సప్లై శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ

6లో..

## టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట ఆలయ బోర్డు

- ఆ మేరకు నూతన విధానాలు హైదరాబాద్‌లో మరో జూ పార్క్
- అనంతగిరిలో నేచర్ వెల్‌నెస్ సెంటర్
- ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల్లో హెల్త్ హబ్
- రామప్పగుడి ఆకృతిలో కీసరగుట్ట పునర్ నిర్మాణం
- హెల్త్, ఎకో, టెంపుల్ టూరిజంపై ప్రత్యేక దృష్టి : 'స్పీడ్'పై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో నూతన విధానాలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూరిజంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాల విధానాలపై అధ్యయనం చేయాలని ఆయన వారికి సూచించారు. ఆయా పాలసీల్లో మెరుగైనవి, మన రాష్ట్రానికి అనువుగా ఉన్న వాటిని అనుసరించాలని కోరారు. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ)పై సమీక్షలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై అధికారులతో సమావేశమయ్యారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం అభివృద్ధి కోసం విడివిడిగా పాలసీలను రూపొందించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. తెలంగాణలో ఉన్న ప్రాచీన ఆలయాలు, చారిత్రక స్థలాలతోపాటు అటవీ ప్రాంతాలు, వైద్య సదుపాయాలన్నింటినీ పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. రవాణాతోపాటు వసతి, పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయలు ఉండేలా కొత్త టూరిజం ప్యాకేజీలను రూపొందించాలని సూచించారు. కవ్వాల్, ఆమ్రాబాద్ అటవీ ప్రాంతాల్లో సఫారీలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. రాత్రి విడిది చేసేందుకు వీలుగా కొన్ని చోట్ల కాటేజీలను నిర్మించాలని చెప్పారు. పర్యాటకానికి అనువైన ప్రాంతాలన్నింటినీ గుర్తించటంతోపాటు వాటిలో ఏయే ప్రాంతాలను ముందుగా అభివృద్ధి చేయాలనే విషయమై టూరిజం, దేవాదాయ, అటవీ శాఖ అధికారులు చర్చించి, నిర్ణయించాలని ఆదేశించారు. కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి, హరిత హొటళ్లు, వసతి గృహాలను నిర్మించి వదిలేస్తే సరిపోదని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వాటి నిర్వహణను నిరంతరం పర్యవేక్షించి, మెరుగ్గా ఉండేట్టు చూడాలని అన్నారు. అప్పుడే అవి పర్యాటకులను ఆకర్షిస్తాయని తెలిపారు. అందుకే కొత్తగా చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటినీ ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంలో చేపట్టాలని సూచించారు. తద్వారా ఉద్యోగాల కల్పనతోపాటు రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడేలా టూరిజాన్ని అభివృద్ధి పరచాలని కోరారు. హైదరాబాద్ బయట దాదాపు వెయ్యెకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్క్‌ను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి జంతువులు, పక్షులను తీసుకొచ్చి కొత్త జూ పార్క్‌లో ఉంచాలని సీఎం సూచించారు. దీంతోపాటు అర్బన్ ఫారెస్ట్రీని అభివద్ధి చేయాలని ఆదేశించారు. జామ్‌నగర్‌లో అనంత్ అంబానీ మూడువేల ఎకరాల్లో వనతార వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, సంస్థలను కూడా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి సూచించారు. అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద ఉందని సీఎం తెలిపారు. అక్కడున్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలని ఆయన నిర్ణయించారు. బెంగళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్‌స్టిట్యూట్ తరహాలో అనంతగిరిలో నేచర్ వెల్‌నెస్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ సెంటర్ ఏర్పాటుకు జిందాల్ ప్రతినిధులు ఆసక్తిగా ఉంటే సంప్రదింపులు జరపాలని అన్నారు. ప్రకృతి వైద్య రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థలను ఆహ్వానించాలని అధికారులకు సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. అచ్చంగా టీటీడీ అనుసరించిన తరహాలోనే బోర్డుకు స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ రాజ గోపురానికి బంగారు తాపడం పనులను కూడా ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఆ ఆలయ అభివృద్ధి పనులు చాలావరకు అర్ధంతరంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అవి అలా ఆగిపోవడానికి వీల్లేదన్నారు. ఇప్పటివరకు ఏయే పనులు జరిగాయి, ఇంకా ఏయే పనులు అసంపూర్తిగా ఉన్నాయనే వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదికను సమర్పించాలంటూ ఆదేశించారు. అక్కడికి వచ్చే భక్తుల సౌకర్యాలు, విడిది చేసేందుకు కాటేజీలు, వాటి నిర్మాణాలకు దాతలు, కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అద్భుతంగా యాదగిరిగుట్టను తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రస్తుతం కీసర గుట్టపై ఉన్న రామలింగేశ్వర ఆలయాన్ని అద్భుతంగా పునర్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి నిర్ణయించారు. ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి ప్రతిరూపంగా.. అచ్చం అదే నమూనాతో కీసరగుట్ట ఆలయాన్ని నిర్మించాలని చెప్పారు. అక్కడ ఉపయోగించిన శ్యాండ్ బాక్స్ టెక్నాలజీ జోలికి పోవద్దనీ, ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీతో రామప్ప ఆలయ ఆకృతిలో యథాతథంగా కీసర ఆలయ పునర్ నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యెకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇక్కడ తమ తమ సెంటర్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే సంస్థలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు ఇచ్చేలా కొత్త పాలసీ తయారు చేయాలని చెప్పారు. వివిధ దేశాల నుంచి వచ్చే వారికి వైద్య సేవలందించే 'వన్ స్టాప్ సొల్యూషన్ ప్యాకేజీ'లను రూపొందించాలని చెప్పారు. ఆన్‌లైన్‌లోనే అన్ని సేవల వివరాలను

మిగతా 7లో..



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో రాష్ట్ర సీఎం?

- నా నాలుకపై నల్ల మచ్చలు ఉన్నాయి చెప్పేంది ఐతీరుతుందని పేల్చిన బాంబు?
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి** రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ స్థాయి సమీక్ష సమావేశాలు కుండలు బద్దలు కొట్టినట్టు ప్రకటించారు. అంతేగాక గతంలో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వచ్చినప్పటికీ ఆయన ముఖ్యమంత్రి కాలేకపోయారని అంటూనే తన నాలుకపై నల్ల మచ్చలు ఉన్నాయని, నేను ఏది మనస్ఫూర్తిగా అంటే అది ఖచ్చితంగా అయి తీరుతుందని ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు సమావేశంలో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేలు, భువనగిరి పార్లమెంటు స్థాయి నాయకులలో చర్చ కు దారి తీసింది. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో ఈ వివాదాస్పద వ్యాఖ్యలు రెండో విడత మంత్రివర్గ విస్తరణ ముందు చేయడం ప్రాధాన్యత సంతరించుకుందని సమీక్షా సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై చర్చోప చర్చలు చేరటం విశేషం. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ పరిధిలో కలిగి ఉన్న సాగునీటి కుంటలు, చెరువులు, సాగునీటి కాల్వల పనులపై ఇరిగేషన్ శాఖ అధికారులతో శుక్రవారం

మిగతా 7లో..

TIMES OF VARTHA (31-08-24)MAA_times of varha main (13-2).qxd 8/31/2024 5:55 AM Page 2



## రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం



సర్వేని తనిఖీ చేసిన మధిర ఏడిఏ ఎస్. విజయ చంద్ర

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రుణమాఫీ కానీ రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగినది. రుణమాఫీ సర్వే లో భాగంగా మొత్తం 125 రైతు కుటుంబ సభ్యులకు గాను,79 రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మధిర ఏడి ఏ విజయచంద్ర తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతో పాటు,కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు,లోన్ అకౌంట్ జిరాక్సులు,పట్టాదారు పాస్బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలి అని ఏడీఏ పేర్కొన్నారు. షెడ్యూలు ప్రకారం,శనివారం రామాపురం,గార్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ అధికారుల బృందాన్ని సంప్రదించగలరని ఏడిఏ, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత,మరీదు త్రివేణి,గోగుల హరికృష్ణ,బద్ధల కార్తీక్,నాగినేని నాగసాయి,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## టీజెయస్ పార్టీ ఖమ్మం జిల్లా కోర్డినేటర్‌గా షేక్ సర్దార్ నియామకం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ జన సమితి ముఖ్య నాయకుల సమావేశం ఖమ్మం నగరం లోని టీజేఎస్ నేత అయినటువంటి గొపగాని శంకర్రావు,నివాసం లో సెప్టెంబర్ 30 న జరిగే పార్టీ ప్లీనరీ ని ఉద్దేశి చకొని పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది, ఇటీవల పార్టీ అన్ని కమిటీ లు రద్దు అవడం తో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసారు,ఈ సమావేశం లొ పార్టీ సభ్యత్వాలు మరియు మండల కమిటీ, గ్రామ కమిటీ ల నిర్మాణానికై నియోజకవర్గాల కోఆర్డినేటర్ ల ను మరియు జిల్లా పార్టీ కోఆర్డినేటర్ గా షేక్ సర్దార్ ని ఆ పార్టీ ముఖ్య నేతలంతా ఎన్నుకున్నారు, తెలంగాణ ఉద్యమ నేపథ్యం, జేఏసీలో కీలక పాత్ర, పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీ కి ఎనలేని సేవలు చేయటం ఇవి అన్ని పరిగణలోకి తీసుకోని తనను జిల్లా పార్టీ కోఆర్డినేటర్ నియమించిన ప్రో. కోదండరాం కి జిల్లా ఇంచార్జ్ గొపగాని శంకర్రావు ,కి జిల్లా పార్టీ ముఖ్య నాయకులకు క్రతజ్ఞతలు తెలిపారు.

## ఆటో,కారు డి..మహిళా మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని నిజాంసాగర్ ప్రధాన కాలువ మూలమలుపు వద్ద శుక్రవారం ఉదయం ఆటో,కారు,ఢీకొని మహిళా మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాందేడ్ కు చెందిన కొంతమంది శుభకార్యానికి బాన్సువాడకు ఆటోలో వస్తుండగా.వర్ని వైపు వెళుతున్న బొలెరో వాహనం ఢీ కొట్టింది.దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఉష అక్కడికక్కడే మృతి చెందింది.మరో ఇద్దరికి స్వల్ప గాయాల య్యాయి. క్షతగాత్రులను బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## అనుమానాస్పద స్థితిలో నర్స్ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని 7 హిల్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న మమత (23) అనే నర్సు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది .కుటుంబీకుల కథనం ప్రకారం బీర్కూరు మండలం బరంగ్ ఏడికి గ్రామానికి చెందిన మమత పట్టణంలోని చైతన్య కాలనీలో నివాసం ఉంటూ, స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మమత మృతదేహాన్ని బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వదిలి వెళ్ళిపోయాడు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు గుర్తించి, మార్చురీకి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని ఆందోళన చేపట్టారు. సీఐ కృష్ణ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## బాన్సువాడ డివిజన్ సబ్ కలెక్టర్‌గా కిరణ్ మై బాధ్యతల స్వీకరణ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ సబ్ కలెక్టర్ గా కిరణ్ మై శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. 2022 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన కిరణ్మయిని ఇక్కడ సబ్ కలెక్టర్ గా నియమిస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె బాధ్యత స్వీకరించడంతో బాన్సువాడ డివిజన్ ఆర్డిఓ గా విధులు నిర్వహించిన రమేష్ రాథోడ్ బదిలీ కానున్నారు. కాగా డివిజన్ కు మొదటిసారి సబ్ కలెక్టర్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్, తాసిల్దార్ వరప్రసాద్, ఆర్ఐలు అశోక్, అంజు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజిక సేవ చేయాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజిక స్పృహతో సమాజానికి సేవ చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని ఆళ్ళపాడు ఉన్నత పాఠశాలలో గణిత ,ఉపాధ్యాయుడు ఎం సి ఆర్ చంద్ర ప్రసాద్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీలత అధ్యక్షత జరిగింది .ఈ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజం భాగస్వామ్యంతోనే ప్రభుత్వ విద్యా రంగం విరిజిల్లుతుందని కావున ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఉపాధ్యాయ ,ఉద్యోగులు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉద్యోగ విరమణ పొందిన రోజే వారికి రావలసిన ప్రయోజనాలను ప్రభుత్వం ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఎంసీఆర్ చంద్ర ప్రసాద్ వారి సర్వీస్ కాలంలో అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరే విధంగా కృషి చేశారన్నారు. సన్మాన కార్యక్రమం ఉద్దేశించి ఎంఈఓ కొత్తపల్లి. వెంకటేశ్వర్లు, ఎంఎన్ఓ దామాల. పుల్లయ్య మాట్లాడుతూ యంసిఆర్ చంద్ర ప్రసాద్ సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో జాయిన్ అయి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేయడం అభినందనీయం అని వారి కుటుంబ సభ్యులందరూ ప్రభుత్వ విద్యారంగంలో ఉపాధ్యాయులుగా పనిచేయడం ఆదర్శనీయమని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి యంసిఆర్ చంద్రప్రసాద్ చేసిన సేవలు వెలకట్టలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాదికారి వీ .రాంబాబు, జిల్లా నాయకులు సదా బాబు, పి గోపాల్ రావు జిల్లా కోటయ్య చిన్న రంగారావు కే సౌభాగ్యలక్ష్మి, పి ఆర్ టి యు నాయకులు కే రామ్మోహన్ ఎం రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, ఆళ్ళపాడు మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, బరకయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు వీరభద్ర స్వామి సిహెచ్ వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రవికిరణ్ ,తదితరులు పాల్గొన్నారు

## చదువులతో పాటు క్రీడలు చాలా అవసరం...

### రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధాన ఉత్సవ మహోత్సవంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల రాజ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. బాన్సువాడ లో క్రీడా పోటీల నిర్వహణకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఆయన తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలో మినీ స్టేడియం ను ఏర్పాటు చేసిన శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి క్రీడాకారులు అందరు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.విద్యార్థులు చదువులతో పాటు సమానంగా క్రీడలను నేర్చుకుంటూ ఉన్నప్పుడే మానసికంగా,శారీరకంగా బలంగా ఉంటారని అన్నారు.క్రీడాదినోత్సవ సందర్భంగా నిర్వహించిన ధ క్రీడా పోటీలలో విజయం సాధించిన జట్లకు ఆయన బహుమతులు అందజేశారు. కబడ్డీ పోటీలో బాలికల ఆశ్రమ పాఠశాల ప్రథమ ,బోర్లం గురుకుల పాఠశాల ద్వితీయ బహుమతి,వాలీబాల్ లో సింధు విద్యాలయం ప్రథమ , బుడ్మి జడ్పీ ఉన్నత పాఠశాలలు విజయం సాధించాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, నాయకులు అంజిరెడ్డి,ఖాలేఖ్, గోపాల్ రెడ్డి, శ్రీధర్, హా కీమ్ , అలిమోద్దీన్, వహాబ్,బాబా తదితరులు, పాల్గొన్నారు.

## విగ్రహాల దాతకు ఘన సన్మానం.



టైమ్స్ ఆఫ్ వార్త ఆగస్టు 30.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో .ఈరోజు అంగరంగ వైభవంగా గ్రామంలోని నూతనంగా రేణుక ఎల్లమ్మ మరియు ఓనమైసమ్మ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో నిర్వహించినారు. గ్రామంలోని గౌడ సంఘం కుటుంబ సభ్యులు ఆడపడుచులు బిందెలతో విగ్రహాల పైన నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి.గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విగ్రహాల దాత డాక్టర్ కాటపెల్లి ఉపేందర్ గౌడ్ శ్రీలత వారి కుటుంబ సభ్యులు పాల్గొని .నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించినారు. తదనంతరం సాయంత్రం గౌడ సంఘం కుటుంబ సభ్యులు అందరూ కలిసి గ్రామ పెద్దలు సహకారంతో బోనాలు సమర్పించినారు. గ్రామ పెద్దలు గౌడ సంఘము కుటుంబ సభ్యులు అందరూ కలిసి విగ్రహ దాత అయినటువంటి డాక్టరు ఉపేందర్ గౌడ్ శ్రీలత వారి కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక అభినందనలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కోమ్మగాని ఐలయ్య గౌడ్ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ కొమ్మ గాని లక్ష్మయ్య చెరుకు సత్యనారాయణ దంతూరి రాములు చెరుకు స్వామి రాగిరి రాములు కొమ్మ గాని జంగయ్య కుమ్మగాని సత్యనారాయణ రాగిరు మల్లేశం శ్రీకాంత్ రామచందర్ కొమ్మగాని వెంకటేశం చెరుకు అంజయ్య గడ్డమీద కుమార్ వెంకటేశం శంకరయ్య గ్రామ పెద్దలు గౌరవ సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వ నమోదును కార్యకర్తలు ఉద్యమంలా చేపట్టాలి

### వర్ధన్నపేట సభ్యత్వ నమోదు ఇన్చార్జి శ్రీరామ్ భూపాల్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట మండలం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పార్టీ సమావేశంను ఇల్లంద గ్రామంలో నిర్వహించారు.సమావేశం మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి అధ్యక్షతన, వర్ధన్నపేట సభ్యత్వ నమోదు ఇంచార్జి శ్రీరామ్ భూపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా గ్రామాల్లో చేపట్టి, ప్రతి బూత్ లో 200 మందిని సభ్యులుగా చేర్చి, పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సభ్యత్వ కార్యక్రమంలో పనిచేసే వారికి పార్టీ గుర్తింపుని ఇస్తుందని, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను ఎప్పటికీ పార్టీ కాపాడుకుంటుందని కార్యకర్తలందరూ ఐకమత్యంగా పనిచేసే ప్రపంచంలోనే పెద్ద రాజకీయ పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఇన్ని రోజులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కష్టపడ్డ దానికి ఫలితం దక్కుతుందని కార్యకర్తలు ఉత్సాహంతో పని చేయాలని ఎ. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్ధన్నపేట నియోజకవర్గం సభ్యత్వ నమోదు సహ ఇంచార్జ్ జడ సతీష్, జిల్లా అధికార ప్రతినిధి



కుందూరు మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పంజా వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఐత రవి, పట్టణ ఉపాధ్యక్షులు వెలమకంటి గిరి, పట్టణ నాయకులు మైస రాము, పిఎసిఎస్ డైరెక్టర్ బూడిద రమేష్, యువ మోర్చా నాయకులు కుమార్, రాజా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తహశీల్దార్ సతీష్ తెలిపారు. మండలంలోని పొన్నారం గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి, పౌర హక్కుల చట్టల ప్రాధాన్యతలను, ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలందరూ సోదర భావాన్ని కలిగి ఉంటూ, గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే సామరస్య వాతావరణంలో చర్చించి, పరిష్కరించుకోవాలన్నారు. ఆదిపత్య ధోరణి ఉండకూడదని, కులమతాలకు అతీతంగా, అందరు కలిసి జీవించి, అభివృద్ధిలో పొన్నారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈసందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎన్జీఓ దేవరాజ్ మాధవన్ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సంబంధించిన కేసుల గురించి ఆరా తీయగా, గ్రామంలో ఎలాంటి కేసులు లేవని గ్రామస్తులు తెలిపారు. అనంతరం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి ఏ కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసు సంతోష్, పెంచాల రాజలింగు, నల్లెల్లి రమేష్, సాటాపూర తిరుపతి, బేర సమ్మయ్య, కాంగ్రెస్ యువజన నాయకులు వినయ్, రవి, భూషణం, నల్లెల్లి ప్రదీప్, మాసు రాకేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (31-08-24)MAA_times of varha main (13-2).qxd 8/31/2024 5:55 AM Page 3



# ఎండోమెంట్ ఉపన్యాస కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## హాజరుకానున్న ప్రొఫెసర్ కె నాగేశ్వరరావు

## కార్మెల్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ ఎం జేవియర్ రెక్స్ ఎస్జే



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
కార్మెల్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థానంలో ఉన్న పూర్వ విద్యార్థులచే విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎండోమెంట్ ఉపన్యాస కార్యక్రమాన్ని విద్యార్థులు ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కార్మెల్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ ఎం జేవియర్ రెక్స్ ఎస్జే కోరారు. శుక్రవారం పట్టణంలోని పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మెల్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులచే విద్యార్థులకు ఎండోమెంట్ ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులను చైతన్య వంతులను చేసేందుకు కార్మెల్ యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటిసారి సెప్టెంబర్ 2న నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కార్మెల్ అకాడమీ పూర్వ విద్యార్థి, మాజీ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ప్రస్తుత రాజకీయ విశ్లేషకులు, ప్రొఫెసర్ కే నాగేశ్వరరావు హాజరై, సుమారు 1000 మంది విద్యార్థులకు విద్య అనేది తెలివికా లేదా ఆదర్శానికా అనే అంశంపై ఉపన్యాసం ఇస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థులు సందేహాలను తీర్చుతూ, వారు అడిగే ప్రశ్నలకు సమాధానం చెబుతారన్నారు. ప్రొఫెసర్ కె నాగేశ్వరావు కార్మెల్ పాఠశాలలో 1974లో చదువుకొని, అంచలంచెలుగా ఎదిగి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించడంతోపాటు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రజలకు సేవలు అందించారని, అదేవిధంగా ప్రస్తుతం రాజకీయ విశ్లేషణకుడిగా ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, పూర్వ విద్యార్థిగా, స్థానికుడిగా ఆయనను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఇదేవిధంగా పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులను తీసుకువచ్చి, విద్యార్థులను ఎండోమెంట్ ఉపన్యాస కార్యక్రమాన్ని కొనసాగిచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి సద్వినియోగం చేసుకుంటూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కోసం రైతుల ధర్నా...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:
సహకార సంఘం ఉద్యోగులు తప్పిదాలతో తమకు రుణమాఫీ కాలేదని ఆరోపిస్తూ బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం హుమనాబాద్ సహకార సంఘం ఎదుట రైతుల శుక్రవారం ధర్నా నిర్వహించారు.సొసైటీ , సిబ్బందిని నిలదీశారు.తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడంలో తప్పులు జరగడంతో రుణమాఫీకి దూరమయామని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ సిబ్బంది తీరుతో 50 మంది రైతులు నష్టపోయామని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంగం పరిధిలోని రైతులు, పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారం శివారులో గల చెత్త డంపింగ్ యార్డును కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికీ తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. యంత్రాల పనితీరును కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేశారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను తెలుసుకున్నారు. చెత్తను శుద్ధి చేసే ప్రక్రియలో పాల్గొంటున్న కార్మికుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి అవసరమైన సేఫ్టీ కిట్లు అందించి వాటిని తప్పనిసరిగా వినియోగించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెత్తను సేకరించే సమయంలోనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా తరలించాలని, ఈ మేరకు ప్రజలలోనూ అవగాహన పెంపొందింపజేయాలని సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, శానిటేషన్ విభాగం అధికారులు ఉన్నారు.

# అలీసాగర్ ఆయకట్టుకు ఎత్తిపోతల పథకం జలాలు

## కోస్లీ పంప్ హౌస్ వద్ద నీటిని విడుదల చేసిన బోధన్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి
అలీసాగర్ ఆయకట్టు పరిధిలో పంటలకు సాగు జలాలు అందించేందుకు వీలుగా శుక్రవారం ఎత్తిపోతల పథకం నీటిని విడుదల చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి నవీపేట మండలం కోస్లీ వద్ద గల పంప్ హౌస్ లో మోటార్లకు పూజలు నిర్వహించి స్విచాన్ చేసి నీటి విడుదలకు శ్రీకారం చుట్టారు. గోదావరిలో ఇంటెక్ వెల్ వద్ద నీటి నిల్వలను, పంప్ హౌస్ లోని మోటార్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..., ఆయకట్టు రైతుల కోరిక మేరకు అలీసాగర్ లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. అయితే, గోదావరిలో నీటి ప్రవాహం తక్కువగా ఉన్నందున, రైతులు పొదుపుగా నీటిని వినియోగించుకోవాలని సూచించారు. పంటలకు అవసరం ఉన్నంత వరకే నీటిని వాడుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిని వృధా చేయకూడదని హితవు పలికారు. రైతాంగ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. పంప్ హౌస్ ప్రాంగణంలో రైతులతో ఎమ్మెల్యే భేటీ అయిన సందర్భంగా పలువురు పంట రుణాల మాఫీ అంశాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నీటి పారుదల శాఖ ఎస్.ఈ గంగాధర్, ఏ.ఈ ప్రణయ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, ఆయా శాఖల అధికారులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ రుక్మిణిపాండురగా విఠలేశ్వరఆలయంలో

# సామూహిక కుంకుమార్చన



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.
మాక్లూర్ లో గల శ్రీ రుక్మిణి పాండురంగ విఠలేశ్వర ఆలయంలో సామూహిక కుంకుమార్చన, రఘు నాథ్ పంతులు ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం పురస్కరించికొని, ముత్తై దువలచేత శ్రీ రుక్మిణి అమ్మవారికి, గాజుల పూజ, పసుపు, కుంకుమ, పూలచే సామూహిక కుంకుమార్చన చేయించారు. శ్రీలక్ష్మి దేవి అష్టోత్తరం, శ్రీ లలిత సహస్ర పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళామణులు పాల్గొని విజవంతం చేశారు.కుంకుమార్చన అనంతరం,శ్రీ పాండురంగ, శివపంచాయతన హను మాన్,ఆలయ నిర్మాణకర్త,బిగాల గణేష్ గుప్తా సహకారంచే, భక్తులకు అన్నదానం నిర్వహించారు .

# విష జ్వరాలతో అల్లాడుతున్న పద్మ నగర్ ప్రజలు

## వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
జిల్లాలోని చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని పద్మనగర్ ఏరియాలో పారిశుద్ధ్య పనులు సరిగ్గా నిర్వహించకపోవడంతో పారిశుద్ధ్యం లోపించి, ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతున్నారని సిపిఎం నాయకులు సామల ఉమారాణి, జడల యామిని, బోయిరే రమాదేవి లు తెలిపారు. శుక్రవారం వారు పద్మనగర్ ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏరియాలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడం మూలంగా మురికి కాలువలు చెత్త చెదారంతో కూడుకుపోయి మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయిందని, దీంతో దోమలు, ఈగలు, దుర్వాసన పెరిగిపోయి, ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే పట్టణం అనేక. పట్టణంలోని పలు వార్డులలో డెంగ్యూ , టైఫాయిడ్, మలేరియా, విష



జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీసం మున్సిపల్ సిబ్బంది కనీసం దోమల మందు ఫాగింగ్ చేయలేదని, బ్లీచింగ్ పౌడర్ చల్లలేదన్నారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు కనీసం ప్రజల బాధలను, ప్రాణాలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పద్మనగర్ కాలనీ సమస్యలు పరిష్కరించకుంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాలతో సమావేశాలు నిర్వహించాలి



## ఎస్సీఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
సింగరేణిలో కార్మిక సంఘం ఎన్నికలు గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం ఇవ్వనందున్న యాజమాన్యం అన్ని కార్మిక సంఘాలతో సమావేశాలు నిర్వహించి, కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు. గత వారరోజులుగా యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై నిర్వహిస్తున్న పోరాటంలో భాగంగా శుక్రవారం ఏరియాలోని కాసీపేట 1 గనిపై గనిమేనేజర్ భూశంకరయ్యకు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గని పిట్ కార్యదర్శి దెబ్బటి తిరుపతి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ఎన్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలిచిన సంఘంతోనే చర్చలు నిర్వహిస్తామని చెప్పిన యాజమాన్యం ఇప్పటివరకు గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం ఇవ్వకుండా, పరోక్షంగా, అనధికారికంగా సేఫ్టీ, ఇతర సమావేశాలకు వారిని పిలుచుకుంటూ, సమస్యలపై మాత్రం చర్చలు నిర్వహించడం లేదని విమర్శించారు. సింగరేణి కార్మికులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సొంతింటి కల, అలవెన్సులపై ఐటి మాఫీతో పాటు సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాలు తెలిపి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని, తదితర డిమాండ్లపై యాజమాన్యం అన్ని కార్మిక సంఘాలతో సమావేశాలు



నిర్వహించాలన్నారు. అదేవిధంగా 190/240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లకు రెగ్యులర్ చేయాలని రిటైర్డ్ కార్మికులకు పెన్షన్, గ్రాట్యూటీ చెల్లించాలని, ఆన్లైన్ చేసినా సీఎంపిఎఫ్ లు అనేక తప్పులు ఉన్నాయని, వాటిని సరి చేసే విధంగా యాజమాన్యం సీఎంపిఎఫ్ అధికారులు సంప్రదింపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో సిఐటియు ఇచ్చిన వినతిపత్రంపై స్పందించిన యాజమాన్యం, కార్మికుని వివరాలన్నిటిని అన్ లైన్ లో పెట్టడం జరిగిందని, ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకుని అవకాశం ఉన్నందున, యాజమాన్యం గనులపై కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి, సరి చేయాలన్నారు. ఈ సందర్భంగా యూనియన్ పోరాటాలను గమనించిన ట్రామర్ కార్మికులు సంపత్, సత్యనారాయణ లు యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి, యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, ఏరియా ఆర్గనైజర్లు బేతి భరత్, కల్వల శ్రీనివాస్, కాసీపేట 2 గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ధనిశెట్టి సురేష్, నాయకులు నాగరాజు, ప్రశాంత్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరం సింగరేణికి వచ్చిన లాభాలను తెలిపి, వెంటనే అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటాను అందజేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు గనిలో గాలి కొరత ఉందని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి, కార్మికుల సమస్యలపై అధికారులతో చర్చించారు. ఏరియాలోని కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, నాయకులు కాసం సమ్మయ్య, మేకల సంతోష్, ప్రేమ్ లాల్, పూదరి శ్రీకాంత్, పంగ చంద్రశేఖర్, బానోతు నాగేశ్వరరావు, సట్ల కొండయ్య, గుమ్మడి సంపత్, భగవాన్ రెడ్డి, ఓ శ్రీకాంత్, జవ్వాజి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన

# కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## అన్ని సెంటర్లలో రాపిడ్ కిట్స్ అందుబాటులో

## ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీతారాం నగర్ కాలనీలో గల అర్బన్ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. ఆసుపత్రిలోని రిజిస్ట్రేషన్ కౌంటర్, అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ విభాగాలు, వివిధ వార్డులను సందర్శించారు. మధుమేహం నిర్ధారణ, రక్తపరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు సంబంధించిన రాపిడ్ కిట్స్ ను పరిశీలించి అన్ని సబ్ సెంటర్లు, పీహెచ్సీలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి రోజు సగటున ఎంత మంది రోగులు వస్తారు, ఎంత మంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని వైద్యులను ఆరా తీశారు.రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ తుకారం రాథోడ్, డాక్టర్ అంజన తదితరులు ఉన్నారు.





# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేటాయించాలి



### కుల గణన నిర్వహించి, బీసీల శాతాన్ని లెక్కించాలి

### బీసీ నేతల ఆమరణ నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు

### బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని, సమగ్ర కుల గణన చేసి, బీసీల శాతం లెక్కించాలని బిసి ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో బీసీ నేతల ఆమరణ నిరాహారదీక్షకు మద్దతుగా, శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం ముందు బిసి ఐక్య కార్యాచరణ చమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి నేతలు మాట్లాడుతూ, బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బీసీ నేతల దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో బీసీ ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, రాష్ట్రాల్లో సమగ్ర కుల గణన చేసి,స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ హిందూ బీసీ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, బీసీ ఆజాద్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జక్కని సంజయ్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ గాడ్గే లు ఆమరణ చేస్తున్నారని, ఈ దీక్షలు నేటికి ఆరవ రోజు చేరిందని తెలిపారు. దీక్షలు ఆరు రోజులు చేరిన, ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా బీసీలను అణగదొక్కడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు మద్దతుగా తన గళాన్ని బిజెపి వ్యతిరేకంగా వినిపిస్తున్న రాష్ట్రంలో బీసీ ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన వర్గాన్ని కాపాడుకుంటూ, బీసీ లను అణగదొక్కడానికి, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ముందుకు పోతుందని, బీసీలు అంటేనే లెక్క లేకుండా, నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని ధ్వజమెత్తారు . కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడించడానికి ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు. నిరాహార దీక్ష చేస్తున్న బీసీ నాయకులకు ఏమైనా జరుగుతే రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు . అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ నాయకులు, బీసీ ఉద్యమానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్, జాతీయ బీసీ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షుడు రంగు రాజేశం,రిటైర్డ్ ఎంఈఓ, బీసీ నాయకులు శ్రీరాముల కొండయ్య, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అఖిల్, బీసీ ఐక్యవేదిక యువజన జిల్లా అధ్యక్షుడు పెద్దల చంద్రకాంత్, బీసీ సంక్షేమ సంఘం యువజన నాయకుడు పిట్టల రవి, బీసీ నాయకులు శాఖ పురి భీమ్ సేన్, రామగిరి రాజన్న చారి, పంపరి వేణుగోపాల్, ఎండి లతీఫ్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్ లు పాల్గొన్నారు.

## సింగరేణి బదిలీ వర్కర్లకు తీపి కబురు

### 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణకు ఆమోదం

### వీరిలో 243 మంది మహిళలు

### త్వరలోనే ఉత్తర్వుల జారీ.. సింగరేణి సిఎండి ఎన్ బలరాం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణిలో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా సింగరేణి పర్సనల్ డైరెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు.సెప్టెంబరు 1, 2024 నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్ లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సింగరేణిలో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా సింగరేణి నియమిస్తోంది. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తేనే జనరల్ మజ్దూర్లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా సింగరేణిలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుందని, క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది.క్రమశిక్షణతో పనిచేయాలి సింగరేణి సిఎండి ఎన్ బలరాం సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. ఉద్యోగాల కోసం ఎందరో ఉన్నత విద్యావంతులు నిరీక్షిస్తున్నారని, కానీ సింగరేణిలో సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్ మజ్దూర్లుగా క్రమ బద్ధీకరించినందున ఇంకా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధులకు గైర్హాజరు కావొద్దని, సమయ పాలన పాటిస్తూ, విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ ఏడాదిలో కంపెనీ ఆధ్వర్యంలో వెయ్యికి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని, అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా కార్పోరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లందులో 9 మంది, మణుగూరులో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం-1 ఏరియాలో 563 మంది, రామగుండం-2 ఏరియాలో 50 మంది, రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లిలో 9 మందిని రెగ్యులరైజ్ చేయబోతున్నారు.

## అక్రమాలు వాస్తవమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు

### అర్హులైన ప్రతి రైతుకు రూ.2లక్షల వరకు రుణమాఫీ ఉంటుంది

### సమస్యలు పరిష్కరించి అందరికీ రుణమాఫీ అయ్యేలా

### అధికారులు చర్యలు తీసుకుంటున్నారు

### బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలోని సహకార సంఘాలలో రుణమాఫీ విషయంలో అవకతవకలు జరిగిన విషయంలో వాస్తవాలు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. నవీపేట్ మండలంలోని కోస్లి గోదావరిలో ఇంటెక్ వెల్ వద్ద నీటి నిల్వలను, పంప్ హౌస్ లోని మోటార్లను పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పందిస్తూ.అర్హులైన ప్రతి రైతుకు రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వివిధ కారణాల వల్ల రుణమాఫీ జరగని రైతుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరించడం జరుగుతోందని, రుణమాఫీ కానీ రైతులు అధికారులను సంప్రదించాలని సూచించారు. తప్పనిసరిగా అర్జీలను పరిశీలించి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించి అర్హులందరికీ పంట రుణాలు మాఫీ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కాగా, పలు సహకార సంఘాలలో పంట రుణాల మాఫీలో అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, సంబంధిత అధికారులతో విచారణ జరిపిస్తామన్నారు. అక్రమాలు వాస్తవమని తేలితే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం చేసే వాటిలోని కాపర్ కాయిల్స్ చోరీ చేస్తున్నారని, దీనివల్ల పంపుసెట్లు పనిచేయక రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నందున ట్రాన్స్ఫార్మర్స్ చోరీలను నిలువరించేందుకు గట్టి నిఘా ఉంచాలని ట్రాన్స్కో, పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నీటి పారుదల శాఖ ఎస్.ఈ గంగాధర్, ఏ.ఈ ప్రణయ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, ఆయా శాఖల అధికారులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకుల కనుసన్నాల్లో పోలీస్ వ్యవస్థ

### అలాంటి పోలీసు అధికారులు ఖాకిని వదిలి ఖద్దరు తొడగాలి

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రస్తుతం ఉన్న పోలీసు వ్యవస్థ అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా నిప్పులు చెరిగారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న సీఐల బదిలీ ఉత్తర్వులు ఆగిపోవడం పై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అయినది స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేసారు. రాజకీయాలకు సంబంధం లేకుండా స్వయం ప్రతిపత్తితో ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీస్ రక్షణ వ్యవస్థ అధికార పార్టీ నాయకులకు గులాంగిరి చేయడం సిగ్గు చేటని, అలాంటి అధికారులు ఖాకి చొక్కా తీసి ఖద్దరు చొక్కా వేసుకోవాలన్నారు. నగరంలో కొందరి సీఐల పై ఎన్నో అభియోగాలు వస్తున్నా, ఏళ్ల తరబడి అదే పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నా ఎందుకు వారి పై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఐల బదిలీ ఉత్తర్వులు ఇచ్చి మళ్ళీ ఆపడం పై ఉన్న మతలబ్ ఏంటో కమీషనర్, ఐజీ సమాధానం చెప్పాలన్నారు. గత ప్రభుత్వం హయాంలో కొందరు ఖాకీలు గులాబీ కండువా వేసుకున్న కార్యకర్తలుగా పని చేసి ప్రభుత్వం మారగానే వారు కూడా పార్టీ పిరాయించినట్లు కాంగ్రెస్ నేతలకు గులాం గిరి చేస్తున్నారని అన్నారు. నిజామాబాదు నగరంలో పోలీస్ అధికారిగా పని చేయాలంటే ముందు కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇక్కడ రావాలా ఏంటి అని ఏద్దేవా చేసారు. ఓ ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ అన్ని శాఖల్లో తలదుర్చడం వల్లే ఈ తంతు అంత జరుగుతుందని మండిపడ్డారు. పోలీస్ వ్యవస్థ పైన ప్రజలకు అపార నమ్మకం ఉందని కొందరు అధికారుల కారణంగా మొత్తం వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందని, అలాంటి వారు నిజామాబాద్ నగరాన్ని వదిలి వెళ్లిపోవాలని సూచించారు. నగరంలో శాంతి భద్రతల పై సామాన్యులకు న్యాయం చేసే అంశాల పైన దృష్టి పెట్టకుండా రాజకీయ నాయకులకు గులాంగిరి చేస్తానంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఇంటర్ లో డిలీట్ ఆప్షన్

### జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఇతర అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్ లో చేరి ఇతర కళాశాలలో చేరేందుకు గాను డిలీట్ ఆప్షన్ ఈనెల 31వ తేదీ ఒకరోజు మాత్రమే ఆన్లైన్లో అందుబాటులో ఉంటుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి శతిరుమలపూడి రవికుమార్ తెలిపారు. రాష్ట్ర ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు లేదా ప్రిన్సిపాల్ లు తమ కళాశాలల్లో చేరిన విద్యార్థులు ఇతర కళాశాలలో చేరడానికి విద్యార్థుల కోరిక మేరకు అడ్మిషన్ డిలీట్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు తమ ఇష్టమైన కళాశాలలో లేదా ఇతర గ్రూపులోకి చేరడానికి అవకాశం కల్పించాలని ఆదేశించారు. ప్రైవేట్ యాజమాన్యాలు, ప్రిన్సిపాల్ లు విద్యార్థుల డిలీట్ ఆప్షన్ చేయకుండా వారి వద్ద ఫీజులు వసూలు చేయడం గానీ, ఇతర ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్య అధికారి హెచ్చరించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందడానికి సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఇంటర్ బోర్డు పొడిగించిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరంలో చేరాడ్నికి పేద, బడుగు, బలహీనర్గాలకు చెందిన, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు అందరు సెప్టెంబర్ 7వ తేదీ వరకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెస్సిఫారం జీపీని తనిఖీ చేసిన ఇంచార్జి డీఎల్పిఓ




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం ఎమ్మెస్సిఫారం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బోధన్ ఇంచార్జ్ డిఎల్పిఓ మధుకర్ శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు.అనంతరం గ్రామంలోని పారిశుధ్య పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజును వివరాలు అడిగి తెలుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రభాలుతున్న సందర్భంగా గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని ఇంచార్జ్ డిఎల్పిఓ మధుకర్ సూచించారు. ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.రోడ్లపై చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని ఆయన సూచించారు.డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోకుండా శుభ్రం చేయాలని అన్నారు. దోమలు వృద్ధి కాకుండా వాటి నివారణకు ఫాగింగ్ మిషన్ తో స్ప్రే చేయాలని ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణకై నాళాలను ఫాగింగ్ చేపట్టడంతో పాటు ఆయిల్ బాల్స్ ను వదలాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మన్మోహన్ శర్మ, కార్యదర్శి రాజు, కారోబార్ కృష్ణ, రహీమ్, తదితరులు ఉన్నారు.

## ప్రేమ విఫలమైందని యువకుని ఆత్మహత్య...

### పోచారం గ్రామంలో చోటు చేసుకున్న ఘటన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామానికి చెందిన ఓ యువకుడు ప్రేమ విఫల మైందని శుక్రవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మోరే దీపక్ అనే 20 సంవత్సరాల యువకుడు గ్రామానికి చెందిన ఓయువతితో ప్రేమలో పడ్డారు.అయితే ఆప్రేమ విఫలం కావడంతో గత కొంతకాలంగా ఆయువకుడు మానసికంగా కుంగిపోయి జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఇంటికి వచ్చిన కుటుంబీకులు ఇంట్లోకి వెళ్ళి చూడగా దీపక్ తాడుకు ఉరివేసుకుని వెళ్లాడుతూ కనబడ్డాడని అప్పటికే దీపక్ మృతి చెందాడని తెలిపారు. మృతుని తల్లి మోరే లత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వఆసుపత్రికి తరలించారు.ఇదిలావుండగా ఆయువకుని ఆత్మహత్యకు తనపైనే ఆరోపణలు వస్తాయని భయభ్రాంతులకు లోనై సదరు యువతి సైతం ఆత్మహత్యకు యత్నించగా హుటాహుటిన కుటుంబీకులు ఆయువతిని నిజామాబాద్ పట్టణంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వినాయక చవితి నేపథ్యంలో ఎడపల్లి మండలంలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారు కచ్చితంగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలని ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణరెడ్డి స్పష్టం చేశారు.ఈమేరకు ఆయన శుక్రవారం పలు మార్గదర్శకాలు జారీ చేశారు.దీనికోసం ఏర్పాటు చేసిన వెబ్సైట్ లింక్ వచ్చే నెల 6 లోపు నిర్దేశిత ఫార్మాట్లో అవసరమైన పత్రాలు జోడించి దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు.ఎలాంటి సందేహాలు ఉన్నా,సమాచారం కావాలన్న ఎడపల్లి పోలీసులను సంప్రదించాలన్నారు.

## టీఎన్జీవోస్ అత్యవసర సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర బాధ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






నిజామాబాద్ జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో రాష్ట్ర సంఘం బాధ్యులు పాల్గొన్నారు. టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన టీఎన్జీవో అత్యవసర జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి, టీఎన్జీవో కేంద్ర సంఘం నందు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికై మొదటిసారి జిల్లాకు విచ్చేస్తున్న మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఎం. హుసేని (ముజీబ్) ముఖ్య అతిథులుగా హాజరై జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
31-08-2024



# ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ



విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు కార్పొరేటు ఇంటర్మీడియట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఐక్య భారత విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ బదిలీ ప్రక్రియలో డిలీట్ ఆప్షన్ ఇవ్వాలని నిజాంబాద్ జిల్లా కేంద్రంలో గల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు తమ తమ కళాశాలలో అడ్మిషన్ కోసం విద్యార్థుల దగ్గరికి పిఆర్ఓ లను పంపించి మాయ మాటలు చెప్పి తమ కాలేజీలో అడ్మిషన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. అయితే ఆయా ఇంటర్మీడియట్ కళాశాలలో బోధన సరిగ్గా లేకపోవడం, హాస్టల్ సరిగ్గా లేకపోవడం వలన విద్యార్థులు ఇతర కాలేజీలకు వెళ్లాలని అనుకొని తాము అడ్మిషన్ తీసుకున్న కళాశాల యజమాన్యాన్ని సంప్రదిస్తే ఆ యాజమాన్యం విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల దగ్గర నుండి డబ్బులు డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కొన్ని కళాశాలలు అడ్మిషన్ చేసుకున్నప్పుడే మూడు నుంచి నాలుగు వేలు విద్యార్థుల మంచి తీసుకోవడం జరిగిందని, మళ్లీ సదరు విద్యార్థి అడ్మిషన్ బదిలీ కోసం వెళ్ళినప్పుడు మళ్లీ నాలుగు నుంచి ఐదు వేలు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి స్పందించి ప్రైవేటు కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులకు అడ్మిషన్ బదిలీ ప్రక్రియలో డబ్బులు వసూలు చేయకూడదని ఒక హెచ్చరిక జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కార్యదర్శి పోషమైన మహేష్, ఉపాధ్యక్షులు వేణు, మారుతి, సాయి, సహాయ కార్యదర్శి ఆశీర్వాదం, సందీప్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి



### సొంత వసతి గృహాలు నిర్మించాలి

### పిడిఎస్యు ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డిచ్పల్లి మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ బాల బాలికల వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డిచ్పల్లి మండల ఎంఆర్ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, డిచ్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పోరాట ఫలితంగానే ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిచ్పల్లి మండల కేంద్రంలో మంజూరు జరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించేందుకు స్థలాన్ని నిర్ధారించాలని, కానీ ఆ స్థలం ఎక్కడుందో ఆచూకే లేదన్నారు. ప్రస్తుత రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి డిచ్పల్లి, మోపాల్, కంజర, రూరల్ మండల విద్యార్థులకు న్యాయం చేసే విధంగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరారు. డిచ్పల్లి మండల కేంద్రంలో బాల బాలికలకు అద్దె వసతి గృహాలలో ఉంటూ అనేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. వెంటనే బాల బాలికలకు సొంత కళాశాల వసతి గృహాలను నిర్మించాల్సిందిగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాల్సిందిగా కోరారు. వెంటనే సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిచ్పల్లి మండల అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి రాజేష్, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సాంకేతిక విద్య.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



గ్రామాల్లో శాంకేతిక విద్య ను అందించాటానికి, కల్లెడి గ్రామ హోవార్డ్ కమ్యూనిటీ స్కూల్, విద్యార్థులచే పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందని హోవార్డ్ కమ్యూనిటీ స్కూల్ యాజమాన్యం తెలిపింది. గ్రామాలలో శాంకేతికవిద్య,విద్యార్థుల నైపుణ్యాలను పెంపొం దించటానికి, ఆధునిక సాంకేతిక విద్యను అను సంధ్యానం చేసి,వారిలో నైపుణ్యాలను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా హోవార్డ్ కమ్యూనిటీ పనిచేస్తుందని సభ్యులు తెలిపారు. రోబోటిక్స్‌లో పేరుపొందిన సంస్థ మెంటర్ మీ,తో కలిసి గ్రామీణ విద్యార్థులకు సైతం,రోబోటిక్స్ నైపుణ్యాలను అందిస్తామని యాజమాన్యం తెలిపింది కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి.బాపురావ్,కరస్పాండెంట్ యు. బృధ్వి, మెంటర్ మీ,సంస్థ వ్యవస్థాపకులు విజయ్ కిరణ్, విద్యార్థులు, తలితండ్రులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల అభ్యున్నతి కోసం స్నేహ సొసైటీ చేస్తున్న సేవలు వర్ణనాతీతం

### జిల్లా మహిళా సంక్షేమ అధికారిని రసూల్ బి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మానసిక వికలాంగుల సంక్షేమంతో పాటు వారి అభ్యున్నతి కోసం స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ చేస్తున్న కృషి మాటల్లో చెప్పలేమని జిల్లా మహిళా సంక్షేమ అధికారిని రసూల్ బి అన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ బైపాస్ రోడ్డు సమీపంలో గల స్నేహ సొసైటీ ఫర్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అందుల వసరుల పాఠశాలలో అంద విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, గౌరవ అతిథులుగా మాజీ కార్పొరేటర్ లు చంద్రకళ, మాయ వర్ సాయిరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి మాట్లాడుతూ స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థ మానసిక దివ్యంగుల సంక్షేమం అభ్యున్నతి కోసం చేస్తున్న కృషి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని తెలిపారు. స్నేహ సొసైటీ విద్యార్థులు దివ్యాంగులయినప్పటికీ ఆరోగ్యవంతులుగా ఉన్న పిల్లలతో సమానంగా పోటీ పడుతూ అన్ని రంగాల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో సైతం ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారన్నారు. అయితే తన వంతు బాధ్యతగా దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న స్నేహ సొసైటీకి ఉపాధ్యాయ బృందానికి, దివ్యంగా విద్యార్థుల అభ్యున్నతి కోసం వారికి కావాల్సిన వసతులపై రాష్ట్ర కమిటీకి నివేదిక పంపించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా అంద విద్యార్థుల ఎయిడెడ్ పాఠశాల కోసం తమ వంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయిలో జరిగే ఆయా రకాల పోటీలకు పంపేదుకు కృషిచేస్తానని తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించి దివ్యాంగుల మధ్యకు రావడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. అనంతరం మాజీ కార్పొరేటర్లు చంద్రకళ, మాయావర్ సాయిరాం మాట్లాడుతూ సేవకు మారుపేరుగా నిలిచిన స్నేహ సొసైటీకి గురించి ఎంత గొప్పగా చెప్పినా తక్కువేనని వారు తెలిపారు. ఎంతో మంది అంద విద్యార్థులు గాని మానసిక దివ్యాంగ విద్యార్థులు గాని ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. ఎప్పుడైతే విద్యార్థుల అభ్యున్నతి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రతి ఒక్కరి ప్రోత్సాహం సమన్వయంతోనే సాధ్యమన్నారు. అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లల సంరక్షణ విషయంలో ఇంట్లో కన్నా స్నేహ సొసైటీ అందుల వసరుల కేంద్రంలో కి పంపినప్పటి నుంచి వారిలో ఎంతో మార్పు వచ్చిందని, చదువులో ముందడుగులో కూడా ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. పిల్లలు ఉన్నత స్థాయికి ఎదుగుతారని నమ్మకం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, రిటైర్డ్ జీవన్ రావు, విద్యార్థుల తల్లిదండ్రులు రజిత, పరమేశ్వరి, ఉపాధ్యాయులు లక్ష్మి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యుడు సత్యంకు ఘనంగా వీడ్కోలు

### ఎన్జీవోస్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బాధ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యుడు కొట్టాల సత్యం ఘనంగా పదవి విరమణ వీడ్కోలు జరిగింది. టీఎన్జీవో భవన్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టాల సత్యం పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా జిల్లా కేంద్రానికి విచ్చేయాలని కోరి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ కార్యవర్గ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఉద్యోగులందరూ టీఎన్జీవో కేంద్ర సంఘం ఇచ్చిన సూచనల మేరకు ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఎప్పటికప్పుడు ఇస్తున్న ఆదేశాలను పాటిస్తూ ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఉద్యోగులందరూ ఉద్యోగుల హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడుట కోసం సమాయత%శీ% కావాల్సిన సమయం ఆసన్నమైందని, త్వరలో ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై రాష్ట్ర జేఏసీ మీటింగ్లో చర్చించి ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామని చెప్పారు. దీనికి ఉద్యోగ లోకం సమిష్టిగా సహకరించి హక్కుల సాధన కొరకు ఉద్యమించేందుకు నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘ అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కేంద్ర సంఘ ఉపాధ్యక్షుడు నరసింహ రెడ్డి, గైని గంగారాం, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోల శ్రీనివాస్, ఏం. సతీష్, టీజీవో జిల్లా అధ్యక్షుడు సంఘం అమృత్ కుమార్, జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, ముఖ్య సలహాదారులు ఆకుల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను జయించేందుకు మానసికంగా శారీరకంగా దృఢం కావాలి

### జిల్లా మహిళ సంక్షేమ అధికారిని రసూల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నేటి రోజుల్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అఘాయిత్యాలను ఎదుర్కొని వాటిని జయించాలంటే మానసికంగా శారీరకంగా దృఢంగా ఎదగాలని జిల్లా మహిళా సంక్షేమ అధికారిని రసూల్ బిలుపునిచ్చారు.జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా పాలటెక్నిక్ కాలేజ్ లో మహిళల పై అత్యాచారాలు, భారత రాజ్యాంగం పై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వక్తలుగా విచ్చేసిన రసూల్ బీ, నర్రా రామారావు హాజరై ప్రసంగించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా స్త్రీల పై వివక్షత, అత్యాచారలు ఘోరంగా పెరిగి పోయాయాని వీటినుంచి రక్షించుకోవాలంటే మానసికంగా, శారీరకంగా దృడంగా తయారు కావాలని జిల్లా మహిళా సంక్షేమ అధికారి రసూల్ బీ అన్నారు. మహిళా చట్టాలు, ఫ్రీ టోల్ నంబర్స్ పట్ల అవగాహనా ఉండాలని వాటి గురించి వివరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహోన్నత మైంది, దీని పీఠిక హోత్మ లాంటిదని, పీతిక లోని సామ్యవాద, లైకీక, ప్రజాస్వామ్యం, ఘనతంత్ర, అంశాల పట్ల అవగహన చేస్తూ కుల, మత రహిత సమాజంకోసం రాజ్యాంగ ప్రాతిపాధికాన ప్రతీది ప్రశ్నిస్తూ మన న్యాయన్ని, ధర్మాన్ని కాపాడుకునే విధంగా విద్యార్థులు తయారు కావాలన్నారు. దీనికి ముందు రాజ్యాంగం పై ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కోయడ నర్సింలు మాట్లాడుతూ శాస్రీయ ఆలోచన పెంచుకొని ప్రతీది తెలుసుకొని అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వెంకట మల్లయ్య, అనురాధ ఫార్మసీ హెడ్, వీరయ్య, శ్రీనివాస్, శ్రీరాంగౌడ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## బాన్సువాడ ఆర్య సమాజ్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన శ్రావణి యజ్ఞ మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ఆర్య సమాజ్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం నాడు శ్రావణమాసం ముగింపు ఉత్సవాన్ని పురస్క రించుకుని విశేష శ్రావణి యజ్ఞము, భజనలు, ప్రవచన ములు, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, ర్వహి స్తున్నట్లు బాన్సువాడ ఆర్య సమాజ్ అధ్యక్షుడు గంప నరేష్ కుమార్ గుప్తా శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. యజ్ఞ బ్రహ్మ ఆచార్య వేద మిత్ర వేదర్తి ప్రత్యేక పర్యవేక్షణలో యజ్ఞము, భజ నో పదేశిక పడకంటి కవిత నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.ఉదయం 8:30 నిమిషాలకు అల్పాహారం, 9:30 నుండి యజ్ఞం, ధ్వజారోహణము, భజనలు, ప్రవచనములు, మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.బాన్సువాడ పట్టణంలోని హిందూ బంధువులందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని జయప్రదం చేయండి

### శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ కమిటీ అధ్యక్షులు మల్లోజు నరేష్ చారి పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల సౌజన్యంతో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న మంగళవారం ఉదయం ఎనిమిది గంటల నుండి ఎల్బీనగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించబోయే శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘాల నాయకులు, విశ్వబ్రాహ్మణ సోదరులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞం కమిటీ అధ్యక్షులు మల్లోజు నరేష్ చారి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యజ్ఞ కమిటీ ప్రధాన కార్యదర్శి నారోజు కొండల చారి,యజ్ఞ కమిటీ కోశాధికారి చెన్నోజు సింహాద్రి చారి, ప్రచార కార్యదర్శులు పసునూరి నరసింహ చారి, దేవరకొండ షణ్ముఖ చారి లతో కలిసి ఆయన మాట్లాడుతూ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవ కమిటీకి తనకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని తెలిపారు. శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవాన్ని తన చేతుల మీదుగా నిర్వహించే అదృష్టం వరించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా విశ్వకర్మ పూజ, యజ్ఞ మహోత్సవం అనంతరం మహాసభ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పుణ్య కార్యక్రమములో విశ్వబ్రాహ్మణ పెద్దలు బంధుమిత్రులు భాగస్వామ్యులై భోజనం తాంబూలాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించి యజ్ఞ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## జహీరాబాద్ ను ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీగా ప్రకటించిన ప్రధాని నరేంద్రమోదీకి

### ధన్యవాదములు తెలిపిన మాజీ ఎంపీ బీబీ పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

మాజీ ఎంపీ బీబీ పాటిల్ కార్యదక్షతకునిదర్శనం.జహీరాబాద్‌లో స్మార్ట్ సిటీకి మోదీ సర్కార్ గ్రీన్ సిగ్నల్..!జహీరాబాద్ ,కామారెడ్డి ప్రాంతలను స్మార్ట్ సిటీలుగా ప్రకటించాలన్న మాజీ ఎంపీ బీబీ పాటిల్లిఖిత పూర్వక విజ్ఞప్తితో జహీరాబాద్‌లో స్మార్ట్ సిటీ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం. జహీరాబాద్‌లో స్మార్ట్ సిటి ఏర్పాటుతో 1,74,000 ఉద్యోగ,ఉపాధి అవకాశాలు. రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడంతో పాటు స్థానికులకు వ్యాపార అవకాశాలు.బీబీ పాటిల్ తను ఎంపీగా ఉన్నప్పుడు జహీరాబాద్‌ను ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పలు మార్లు పార్లమెంట్ లో ప్రస్తావించడంతో పాటు సంబంధిత మంత్రులకు లిఖిత పూర్వకవిజ్ఞప్తులుచేశారు.జహీరాబాద్‌లో స్మార్ట్ సిటీ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా మా ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి,కేంద్ర మంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ కి,కేంద్ర టూరిజం శాఖ మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు, జహీరాబాద్ పార్లమెంట్ ప్రజల పక్షాన తెలిపారు.

## బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో నేడు శ్రావణమాసం ముగింపు ఉత్సవాలు...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో నేడు శ్రావణమాసం ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప ఆలయ వ్యవస్థాపకులు బెజుగం శంకర్ గుప్తా పెద్ద గురుస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విటల్ రెడ్డి, ప్రోగ్రాం ఇంచార్జ్ పిన్నూరి మల్లికార్జునరావు గురుస్వాములు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. శ్రావణమాసం నెలరోజుల పాటు అయ్యప్ప ఆలయంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ముగింపు ఉత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజులు విచ్చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. బ్రహ్మశ్రీ పాషర్లపాటి శ్రీనివాస్ బంగారయ్య శర్మ గురువుతో "ధర్మం దారి తప్పితే"? అనే అంశంపై ప్రత్యేకంగా ప్రవచనం ఉంటుందని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ గాసుల బాలరాజ్ ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని వారు పేర్కొన్నారు. అందుకని బాన్సువాడ పట్టణంలోని హిందూ బంధువులు, భక్తులు, అమ్మ స్వాములు, అయ్యస్వాములు, ఆలయ కమిటీ ప్రతినిధులు, అందరూ సకాలంలో భారీ సంఖ్యను హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

## తెలుగు భాష పై పట్టు సాధించాలి...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని రిపుల్స్ లెర్నింగ్ క్యాంపస్ స్కూల్లో తెలుగు భాష ,జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నర్సింగ్ రావు మాట్లాడుతూ నేటితరం యువత తెలుగు భాష సాంస్కృతి పై పట్టు సాధించాలని అన్నారు. అలాగే క్రీడలతో మానసిక ఉల్లాసం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని అన్నారు. అనంతరం తెలుగు, వ్యాయమ టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
31-08-2024


## అబ్దుల్లాపూర్ మెట్ తహశీల్దార్‌గా సుదర్శన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలం తహశీల్దార్ గా సుదర్శన్ రెడ్డి శుక్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు చేవెళ్లలో విధులు నిర్వర్తించిన ఆయన బదిలీపై అబ్దుల్లాపూర్మెట్ మండలానికి రాగా ఇక్కడ తహశీల్దార్ గా విధులు నిర్వర్తించిన రవీందర్ దత్తు శంషాబాద్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటానని, చెరువులు కుండలు ఆక్రమణకు గురైతే ఉపేక్షించే ప్రసక్తే లేదని కబ్జాదారులు ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. ధరణిపై ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉ ంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగించి నిజాయితీ చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరించడమే కాకుండా సందర్భం వచ్చినప్పుడు తమ నిజాయితీని చాటుకుంటామని నిరూపిస్తున్నారు వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు. వివరాల్లోకి వెళితే శివ అనే యువకుడు హయత్ నగర్ నుండి వనస్థలిపురం వైపు వెళుతుండగా మార్గమధ్యలో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. ఈ క్రమంలో హయత్ నగర్ లో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న వనస్థలిపురం ట్రాఫిక్ కానిస్టేబుల్ చిలుక మహేష్ కు రోడ్డు పక్కన మొబైల్ ఫోన్ కనిపించింది. మొబైల్ ఫోన్ తీసుకున్న కానిస్టేబుల్ ఈ మొబైల్ ఫోన్ ఎవరిదో అంటూ ఆరా తీస్తున్న క్రమంలో కొద్దిసేపటి తర్వాత ఆ మొబైల్ ఫోన్ కు మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు శివ కాల్ చేసి జరిగిన విషయం చెప్పాడు. అనంతరం బాధితుడిని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గట్టుమల్లు భూపతి సమక్షంలో బాధితుడికి అప్పగించడం జరిగింది. విధుల్లో నిజాయితీని ప్రదర్శించిన వనస్థలిపురం ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఇన్స్పెక్టర్ గట్టు మల్లు భూపతి తో పాటు పలువురు అభినందించారు.

## హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శుక్రవారం హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఉమా తో కలిసి హాస్పటల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ ఉమా మాట్లాడుతూ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో వర్షాకాలం వల్ల చెట్లు విపరీతంగా పెరిగి చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజలడంతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంటుందని కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఆస్పత్రి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉ ండడంతో హాస్పిటల్ కి వచ్చే రోగులు ఆసుపత్రి సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య పరిష్కారానికి హాస్పిటల్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఎంటమాలజీ అధికారి రవీందర్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ రాకేష్ కు సూచించడం జరిగింది. హాస్పిటల్ పరిసరాల్లో ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మల్కాజ్ గిరి బిజెపి పార్టీ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, బిజెపి సీనియర్ నాయకులు పాండాల శ్రీధర్ గౌడ్, గంగని శ్రీను, ఎర్రవల్లి సత్యనారాయణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ తీరానికి అస్నా తుపాన్ తాకిడి

అరేబియా సముద్రంలో గుజరాత్, పాకిస్థాన్ తీరంలో నెలకొన్న అస్నా తుపాన్ భీకర రూపం దాల్చింది. గుజరాత్‌లో బారీ వర్షాలు, పెనుగాలుల ఘటనల్లోఇప్పటి వరకూ 42 మంది చనిపోయారు. తుపాన్ తీవ్రత నేపథ్యంలో తీరం వెంబడి ఉన్న ప్రాంతాల నుంచి వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అరేబియా సముద్రంలో ప్రత్యేకించి ఇక్కడ తుపాన్‌లు రావడం అరుదు. దాదాపు 64 ఏండ్ల తరువాత ఈ సీజన్‌లో ఈ తుపాన్ రావడంపై వాతావరణ పరిశోధకులు ప్రత్యేక దృష్టి సారించారు. అస్నా తుపాన్ గుజరాత్ తీరం నుంచి క్రమేపీ పాకిస్థాన్ వైపు సాగుతోందని ఐఎండి తెలిపింది. తుపాన్ గుజరాత్‌లోని భుజ్‌కు దాదాపు 190 కిలోమీటర్ల దూరంలో పశ్చిమ వాయవ్య దిశలో ముందుగా తలెత్తింది. తరువాత దిశ మార్చుకుందని వెల్లడించారు. ఈ అస్నా తుపాన్ స్థాయిల్లో వ్యత్యాసాలతో దాదాపు నాలుగయిదు రోజులు గుజరాత్ తీరంపై ప్రభావం చూపడం కీలక పరిణామం అయింది.

## చెరువులు, కుంటలు, నాలాలు

# కబ్జాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించం

- మేడిగడ్డ కూలడం దుఃఖపూరితం
- సుందిళ్ళ, అన్నారం ప్రాజెక్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకం?
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన మేరకే హైదరాబాద్ మూసి ప్రక్షాళన పనులు
- భవిష్యత్తులో భువనగిరికి దేవాదుల ప్రాజెక్టు నుండి సాగునీరు అందిస్తాం
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి కాలువలను పూర్తి చేసి సస్యశ్యామలం చేస్తా
- రాష్ట్ర నీటి పారుదల శాఖ, సివిల్ సప్లై శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

తెలంగాణ రాష్ట్రంలో భూగర్భ జలాల అభివృద్ధికి నిర్మించిన గొలుసు చెరువులు కుంటలు, నాలాల భూములను కబ్జా చేస్తే, వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ క్యాబినెట్ మంత్రి కెప్టెన్ ఉత్తమ కుమార్ రెడ్డి హెచ్చరించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకే హైదరాబాద్ మూసి నది ప్రక్షాళన పనులు చేపట్టున్నామని ఆయన వివరించారు, అంతేగాక భవిష్యత్తులో బోనగిరి కి దేవాదుల నుండి లక్ష ఎకరాల మేర సాగునీరు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో జరిగిన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై ఆయనతో పాటు రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి హాజరయ్యారు. హెలిపాడ్ వద్ద మంత్రులకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనస భ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జనగాం శాసనసభ్యులు పల్లా రాజశేఖర్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, భువనగిరి డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, మున్సిపల్ చైర్మన్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు ఘనంగా పుష్ప గుచ్ఛాలిచ్చే స్వాగతం పలికారు. అనంతరం భువనగిరి మం డలం అనాజిపురం శివారులోని బునాదిగాని కాలువను మంత్రి శాసనసభ్యులతో కలిసి పరిశీలించారు. ఇరిగేషన్ పనులపై ఏర్పాటుచేసిన సమీక్ష కార్యక్రమంలో పవర్ పాయి ంట్ ప్రజెంటేషన్ ద్వారా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సాగునీటి పారుదల ప్రాజెక్టుల పనులను వివరించడం జరిగిం ది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ.. భువనగిరి పార్లమెంటు పరిధిలో, అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి సస్యశ్యా మలం చేస్తానని హామీ ఇస్తునే అది నాధర్మమన్నారు. బునాదిగాని కాలువకు 269 కోట్లు, పిల్లాయిపల్లి కాలువకు 86 కోట్లు, ధర్మారెడ్డి కాల్వకు 133 కోట్ల ప్రభుత్వ నిధులు అవసరమన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం అవస రమైన భూసేకరణను పనులకు ఆయా శాసనసభ్యులు సహకరించా లని మంత్రి కోరారు. గత పది సంవత్సరాలు అనాలోచిత కే సి ఆర్ ప్రభుత్వ విధానాల వల్ల లక్ష 80 వేల కోట్లు రూపా యల నిధులు ఖర్చు చేశారని మంత్రి వివరిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత, కొత్త కాలువల పునరుద్ధరణ పై విభేదాలు లేకుండా ప్రాజెక్టులన్ని టిని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోనికి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. బునాదిగాని, పిల్లయిపల్లి, ధర్మారెడ్డి కాలువల నిర్మాణానికి ఖచ్చితమైన హామీ ఇస్తున్నా మని, కావలసిన నిధులైన మంజూరు చేస్తామని హామీ ఇచ్చా రు. శాసనసభ్యులు భూసేకరణ పనులువెను వెంటనే చేస్తే ఒక సంవత్సరంలో పనులు పూర్తి చేయవచ్చని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టుపనుల పురోగతిపై సమీక్షించడం జరిగిం దని, భవిష్యత్తులో భువనగిరి ప్రాంతానికి దేవాదుల నుండి లక్షల ఎకరాలకు సాగునీళ్లు అందించేం దుకుగాను కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రెండేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. మేడిగ డ్డ కూలడం అతిపెద్ద దుఃఖపూరిత విషయ మని, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల పరిస్థితి భవిష్య త్తులో ప్రశ్నార్థ కంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. భవిష్యత్తులో లిఫ్ట్ ఇరిగేషన్లు, చెక్ డ్యాములు పూర్తి చేస్తామ నారు. చెరువులను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..**

ఇందిరమ్మ రాజ్యం వచ్చి 8 ఎనిమిది నెలలు పూర్తి అయ్యాయి. 16 సంవత్సరాల క్రితం సోనియాగాంధీ శంకుస్థాపన చేసిన దేవాదులకు శుక్రవారం ఉదయం సందర్శించామన్నారు. 2026 మార్చి నాటికి దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి సోని యా గాంధీ చేతుల మీదుగా ప్రారంభించి జాతికి అంకితం చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 6 లక్షల ఎకరాలకు నీరు వస్తుంది. 31 వేల కోట్ల రుణమాఫీలో భాగంగా 18 వేల కోట్లు ఇప్పటి వరకే మాఫీ చేయడం జరిగిందని, మిగతా 13 వేల కోట్ల రూపాయలు కూడా త్వరగా మాఫీ చేస్తామని, అవసరమైతే ఇంకా 500 కోట్లు ఎక్కువైనా ఇస్తామని వివరించారు.. గడిచిన ఉమ్మడి రాష్ట్రం లో 18 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం జరిగిందని, రాబోయే 45 రోజుల లోపు రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు నిర్మాణానికి ముగ్గుబోయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రభుత్వం మీది. ప్రజల కోరికలను మన ముఖ్యమంత్రి నాయకత్వంలో పూర్తి చేస్తామని అన్నారు. ధరణి ప్రక్షాళన చేస్తామని, ల్యాండ్ రెవెన్యూ చట్టాన్ని దేశం లోనే రోల్ మోడల్‌గా చేస్తామన్నారు.

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..**

సాగునీటితో ఆలేరు, భువనగిరి ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరారు. గత పది ఏళ్లలో ఏ ప్రాంతానికి కూడా నీళ్లు ఇవ్వలేదని, గంధమల్ల, బునాదిగాని కాలువ, దేవాదుల, టపాస్ పల్లి కాలువలు త్వరితగతిన పూర్తి చేయాలి. 54,000 ఎకరాలకు నీరు అందించే 1.4 టీఎంసీల నిలువ కలిగిన గంధమల్లను 575కోట్లతో, నవాబ్ పేట కాలువ 148 కోట్లతో పూర్తి చేయాలని, టపాస్ పల్లికి నీరు అందిస్తే రాజపేట సస్యశ్యామలం అవుతుందని, కొండపోచమ్మ సాగర్ ద్వారా ఇంకా 20 చెరువులు నింపే అవకాశం ఉందని, ఆ పనులు చేపట్టాలని, యాదగిరిగుట్ట గండి చెరువుకు కూడా నీరు ఇవ్వాలని కోరారు.

**భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...**

ఈ మూడు కాలువలకు సంబంధించి చివరి వరకు కాలువలు పెంచితే దీర్ఘకాలం ఉపయోగకరంగా ఉంటాయని, భూసేకర ణ జరిగితేనే ప్రాజెక్టులు ఫలిస్తాయని, అందుకోసం భూసే కరణకు శాసనసభ్యులు కలిసి కృషి చేయాలని కోరారు.

**శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్ మాట్లాడుతూ..**

ప్రధానంగా గంధమల్ల ప్రాజెక్టుకు నిధులు కేటాయించినం దుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లోరైడ్ ఇంకా ఉన్నదని నివేదికలు చెబుతున్నాయని, మూసి వ్యర్థాల వలన అనారోగ్యా లు, మానవాళికి ముప్పు వస్తున్నదని, గంగా ప్రక్షాళన టైపులో మూసి ప్రక్షాళన చేయాలన్నారు. స్వచ్ఛమైన తాగు నీరు కోసం ప్రతి పాఠశాలకు నిధులు కేటాయించాలని కోరారు. టపాస్ పల్లి రిజర్వాయర్ నుండి రాజపేటకు కాలువ నిర్మాణం చేయా లని, మల్కాపూర్ కాలువను మానాపురం వరకు ఇవ్వాలని, ఆలేరుతో పాటు ఉమ్మడి నల్లగొండలో చెరువుల పూడిక తీయాలని, అదనంగా నిధులు మంజూరు చేయాలని, పనులు శీఘ్రంగా ప్రారంభించి త్వరితగతిన ముగించాలని కోరారు.

**భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...**

ఈ మూడు కాలువలకు సంబంధించి నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కాలువల పను లు వెడల్పు చేస్తున్నారని, తద్వారా ఏడు రెట్ల నీళ్లు అధికంగా వచ్చే అవకాశం ఉందని, మంచి కాంట్రాక్టర్లను నియమించి పనులను త్వరగా పూర్తి చేయాలని, అలీనగర్, భీమలింగం కెనాల్, బొల్లెపల్లి వంటి చిన్న కాలువలు కూడా చేపట్టాలని కోరారు. బస్వాపూర్ 90 శాతం పూర్తి అయిందని, దాని కింద తిమ్మాపూర్, బస్వాపూర్ నిర్వాసితులకు ఆర్‌ఓఆర్ కింద నష్టపరిహారం నిధులు ఇవ్వాలని కోరారు.



**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ...**

బునాదిగాని కాలువ పనులకు 269 కోట్లు కేటాయించినందు కు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అసిఫ్ నహార్ కాలువకు 5 కోట్లు కేటాయించాలి, కాలువ వదిలి చెరువులు నింపాలి. కేతిరెడ్డి ప్రాజెక్ట్ కాలువ తీస్తే 8 గ్రామాలలో 30 వేల ఎకరాల కు సాగునీరు వస్తుంది. అమ్మనబోలు నుండి చిత్తలూరు వరకు 5 చెక్ డ్యాములు ఏర్పాటు చేస్తే దాదాపు లక్ష ఎకరాలు సాగులోకి వస్తుంది. రుద్రమచెరువును రిజర్వాయర్ చేయాలి. శాలిగౌరారం, మాదారం, ఇటికిలపాడు ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలి. ఎస్సార్ ఎస్పి 27 కిలోమీటర్ల లైనింగ్ కూడా పూర్తి చేయాల్సి ఉంది. రైతు క్షేమం కోరే ప్రభుత్వానికి అండ గా రైతుల నుండి భూసేకరణకు శాసనసభ్యులమంతా కృషి చేస్తాము.

**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...**

నేను గతంలో ఎంపీగా ఉన్నప్పుడు రైతాంగం మేలు కోసం అనేక పనులు చేయడం జరిగింది. గత ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద లక్ష కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, కానీ ఒక్క రూపాయి కూ డా ఈ ప్రాంతానికి ఖర్చు పెట్టలేదని అన్నారు. ఈ ప్రాంతానికి కృష్ణా, గోదావరి లేదని, బస్వాపూర్ ద్వారా గోదావరి జలాలు వస్తే రైతులకు న్యాయం చేసిన వారమవుతామని అన్నారు. మూసి వలన ఇక్కడ కాలుష్యం పెరిగిందని, ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని మంత్రిగారు వ్యక్తిగతం గా సాగునీటికి కృషి చేయాలని కోరారు. కాలువల వెడల్పు పనుల ద్వారా పిల్లాయిపల్లి కాలువ 56వేల ఎకరాలకు, అలాగే ధర్మారెడ్డి కాలువను 30 వేల ఎకరాలకు పెంచవచ్చని అన్నారు. ఇందుకోసం దూరదృష్టితో తిరిగి డిజైన్లను తయారు చేయాలని, బునాదిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువల వెడల్పు, లైనింగ్ స్ట్రక్చర్స్ చేస్తే ఎక్కువ మంది రైతులకు న్యాయం కలుగుతుందని అన్నారు. మూసి వలన ఈ ప్రాంత వాసులు నష్టపోతున్నారని, దీనికి చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వ ంలో 10 శాతం పనులు కూడా కాలేదని అన్నారు. అలాగే డిండి లిఫ్ట్ ద్వారా మునుగోడుకు నీరు అందించాలని కోరారు.

**ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ..**

శివన్నగూడెం ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాలకు సంబం ధించిన సాగునీటి పనులు పూర్తి చేయాలని కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గం 80 శాతం మూసి కిందనే ఉందని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, రాచకొండ కాలువలే ఆధారమన్నారు. ఇప్పటి వరకు సరైన వర్షాలు కూడా పడలేదని, ఐటిపాముల లిఫ్ట పనులు 100 కోట్లతో చేపట్టాలని, బ్రాహ్మణవెళ్ళాం ప్రాజెక్టు ద్వారా 61వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి, అందుకు 250 కోట్లు అవసరమని తెలిపారు. పానగల్లు నుండి ఐటిపాముల కు నీళ్లు వస్తే చెరువులు నింపవచ్చని, కాబట్టి సాగు నీరు విడుదల చేయాలని కోరారు. జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ధర్మసాగర్ నుండి గండిరామారం లిఫ్ట్ పనులు చేయాలని, 90 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయని, 207 కోట్లతో పనులు చేయవచ్చునని, 500 చెరువులను కూడా నింపవచ్చని, నిధులను మంజూరు చేయాలని కోరారు.

## ఇండస్ట్రియల్ పార్క్ స్థాపన కోసం భూ పరిహారం విషయంలో చర్యలు తీసుకుంటాం

**జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు**

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**



శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో. తూప్రాన్ తాసిల్దార్ విజయలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ భూ సేకరణ సూపరిండెంట్, ప్రసాద్ ,మెదక్ జిల్లా తూఫ్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామ పట్టేదారు భూ యజమానులతో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు సమావేశం నిర్వహించారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం చేపట్టడం వల్ల 25 ఎకరాల 10 కుంటల భూమి పోతుందని దాని న్యాయమైన పరిహారం ఇప్పించాలని , పట్టేదారు భూ యజమానులు అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. చైర్మన్ డి. ల్.న్.సి. జిల్లా కలెక్టర్, మెదక్ జీవో .యం ఎస్ .నెం లో ఉన్న షరతుల ప్రకారం సమ్మతి అవార్డుపై వారి భూములను ఇవ్వడం ద్వారా అభివృద్ధి ప్రక్రియలో పాల్గొనడానికి ముందుకు వచ్చిన పట్టేదార్లు/భూ యజమానులను అభినందిం చారు మేడ్చల్ - సిద్దిపేట జోన్, టీజీక్ , హైదరాబాద్, సై కింది భూములు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ స్థాపన కోసం కొనుగోలు చేయనున్నారని తెలిపారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం చేపట్టడం వల్ల భూ పరిహార విషయంలో జిల్లా కలెక్టర్ గారితో సంప్రదించి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. గుండ్రెడ్డిపల్లి గ్రామ పట్టాదారు భూ యజమానులు సమన్వయం తో ఉండాలన్నారు. వారికి ప్రభుత్వం నుంచి రావవలసిన ప్యాకేజీ విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టేదారు భూ యజమానులు అంజాగౌడ్, కయ్యం బుచ్చి రెడ్డి ఇతర పట్టేదార్లు. తదితరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (31-08-24)MAA_times of varha main (13-2).qxd 8/31/2024 5:56 AM Page 7



## వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోండి

**గణేష్ మండపాల దగ్గర ఇద్దరు వాలంటీర్ కంపల్సరీ**

**నాణ్యమైన విద్యుత్ వైర్లను వాడాలి రాత్రి 10 గంటల వరకు మైకులు కట్ చేయాలి**

**డీజే బాక్స్ లకు అనుమతి లేదు.. ఉత్సవాల పేరట చందాలు వసూలు చేయరాదు : నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్





మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భం గా మండల ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు జరుపుకునే వారు వినాయక మండపాలకు తప్పనిసరిగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల దగ్గర ఉండేవారు విద్యుత్ వైర్ల విషయంలో నాణ్యమైన విద్యుత్ వైర్లను వాడాలని ఎవ్వరికి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కావలసిన తగు జాగ్రత్తలు తీసుకోవాలని గణేష్ మండపాల దగ్గర నిమజ్జనం అయ్యేటంతవరకు ప్రతిరోజు ఇద్దరూ మండపాల దగ్గర కాపలాగా ఉండాలని గణేష్ మండప నిర్వాహకులు ఎటువంటి సంఘటన లు జరగకుండా బాధ్యత వహించాలని నిమజ్జనం రోజున డీజే బాక్స్ లకు అనుమతి లేదని ఈ వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుత వాతావరణం లో ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది యువజన విభాగం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువతితో అడ్డంగా దొరికిపోయిన కౌన్సిలర్..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోదన్ బల్దియాకు చెందిన ఓ బిఆర్ఎస్ కౌన్సిలర్ కు స్థానికులు దేహశుద్ధి చేశారు. ఈ సంఘటన శుక్రవారం బోదన్ పట్టణంలో జరిగింది. ఓ యువతితో లాడ్జీలో ఉండగా రెడ్ హ్యాండేడ్ గా పట్టుకున్న స్థానికులు బిఆర్ఎస్ కౌన్సిలర్ ను చితక బాదారు. శారీరిక సుఖం కోసం తన కూతురు వయసున్న అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకున్న కౌన్సిలర్ బోధన్ బస్టాండ్ వద్ద ఓ లాడ్జ్ లో అడ్డంగా దొరికిపోవడంతో అమ్మాయి తల్లిదండ్రులు,బంధువులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

# అవగాహన లేక అడ్డగోలుగా నాటారు...

**జీవకోటికి హాని తలపెట్టే కోనో కార్పస్ చెట్లు.. పక్షులు కూడా వాలని చెట్టు కోనో కార్పస్..**

- 80 మీటర్ల లోతు వరకు వెళ్ళే వేర్లు...
- విషవాయువులతో ప్రాణాంతక మొక్క... కొత్త రోగాలకు ఆజ్యం...
- చెట్లు కనిపిస్తే తొలగించాలని పర్యావరణవేత్తల సూచన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు అని పెద్దలు చెప్పారు.. అందుకే ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపడు తున్నాయి. పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగటమే కాకుండా ఆహ్లాద వాతావరణం ఏర్పడి ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి.మొక్కలు పర్యావరణానికి, మానవాళికి మేలు చేస్తాయి. అయితే, అన్ని రకాల మొక్కలు అలా చేయవు. కొన్ని రకాల మొక్కలు మనకు చేటు చేస్తాయి.అలాంటిదే ఈ కోనో కార్పస్ మొక్క. మొక్కలు సాధారణంగా ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. కానీ ఇవి ఆక్సిజన్‌ను తీసుకుని కార్బన్‌డైయాక్సైడ్ విడుదల చేస్తాయని, ఈచెట్లల్లో కోనోకార్పస్ మొక్కని పరిశో ధనలు జరిపిన శాస్త్రవేత్తలు ప్రమాదకరమైనదిగా కనుగొ న్నారు. పక్షులు వాలని ప్రాణాంతక చెట్టు ఈ కోన కార్పస్. సృష్టిలో గబ్బిలం వాలని చెట్టు ఏదైనా ఉందంటే అది కోనోకార్పస్ మాత్రమే.. ఐతే ఉన్నా రోగాలు సాలవంటు మొక్కల ద్వార కొత్త రోగాలకు ఆజ్యం పోసినట్టవుతుంది.

### అవగాహన లేక నాటారు...

ఈ మొక్క అమెరికా ఖండం లోని తీర ప్రాంతాల్లో పెరుగుతుం దని నిపుణులు పేర్కొన్నారు. వీటిపై పూర్తి అవగాహన లేని అధికారులు హరిత హారంలో భాగంగా రోడ్ల పక్కన, డివైడర్ల మధ్య, వెంచర్లలో, పల్లెప్రకృతి వనాల్లో విరివిగా నాటారు. దీనికి వేగంగా పెరిగే లక్షణం ఉంది. అలాగే పచ్చగా అందంగా శంకు ఆకారంలో కనిపిస్తుంది. ఎడపల్లి మండలం లోని జాన్కంపేట్ గ్రామంలోనే కాకుండా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపుల, వెంచర్లలో ఈ కోనో కార్పస్ మొక్కలను వందల్లో నాటారు. ముఖ్యంగా బోధన్-నిజామాబాద్ ప్రధాన రోడ్డులో ఎమ్మెస్సి ఫారం మొదలుకొని ఎడపల్లి శివారు వరకు ఈచెట్లను డివైడర్ మధ్య, కొన్ని ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా నాటారు. అలాగే ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సైతం ఈమొక్కలు దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా ప్రతీ పల్లె ప్రకృతి వనం లో ఈ మొక్కలనే నాటారంటే అధికారులకు ఈ మొక్కలపై ఎంతపాటి అవగాహన ఉందో అర్థం అవుతుంది. నూతనంగా వెంచర్లు చేశారంటే అందులో ఈ చెట్లే దర్శనమిస్తు న్నాయంటే అవి ఎంత వేగంగా పెరుగుతాయో అర్థమవుతుంది.పాఠశాలల్లో,హాస్టళ్ళల్లో చాలా వరకు ఈ మొక్కలే దర్శనమిస్తున్నాయి.ఏపుగా పెరిగితే కొమ్మలు తొలగిస్తున్నారే తప్ప.. ఈమొక్క ద్వారా ప్రమాదం పొంచి వున్నా సంగతి మరిచారు. చూడడానికి పచ్చదనం, అందం కోసం పెంచే ఈ మొక్కల వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతు ందని, ప్రపంచాన్నే గడగడ లాడించిన కరోనా మహమ్మారి సోకిన వ్యక్తికి శ్వాసకోశ సమస్యలతో ఎలా ఇబ్బంది పడతాడో ఈకోన కార్పస్ చెట్ల నుంచి వచ్చే గాలిని పీల్చేవారు కూడా అంతటి ప్రమాదానికి గురయ్యే అవకాశముందని వైద్యులు, నిపుణులు హెచ్చ రిస్తున్నారు. ఈ చెట్లు పూల నుంచి అధికంగా పుప్పొడి వస్తుంది. 80మీటర్ల లోతు వరకు వీటి వేర్లు వ్యాపించి భూగర్భ జలాలను పీల్చేస్తాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.

### ఈమొక్కలను వేర్లనుంచి తొలగించాలి..

జీవకోటికి ప్రాణహాని తలపెట్టే కోనోకార్పస్ మొక్కలను, వేర్ల నుంచి తొలగించి ప్రజలను కాపాడాలని నిపుణులు, వైద్యులు కోరుతున్నారు. ఇది వదిలిన కార్బన్ డై ఆక్సయిడ్ గాలిలో కలవడం, మనుషులు పీల్చుకుంటే శ్వాసకోశ సమస్యలు రాడవం జరుగుతోంది. ముఖ్యంగా శీతాకాలంలో ఈసమస్య అధికంగా ఉంటోందని వైద్యులు పేర్కొంటున్నారు. తెలంగాణా రాష్ట్రంలో దాదాపు 11 కోట్లకు పైగా ఉన్నాయని అంచనా. కోనో కార్పస్ విడుదల చేసేది విషవాయువులు అని తెలిసి కొన్ని చోట్ల మొక్కలను తొలగించారు. ఈ మొక్కలు ఎక్కడ ఉ న్నా సమూలంగా నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ మొక్కల పుప్పొడితో శ్వాసకోశ వ్యాధులు వస్తాయని పలు దేశాల్లో సైతం వాటిని నిషేధించారు.

### ప్రాణాంతక మొక్కపై అవగాహన ఉండాలి...

ప్రముఖ పర్యావరణవేత్తలు, మీడియా ద్వారా ప్రజలందరికీ ఈ ప్రాణాంతక మొక్క పై పూర్తి అవగాహన రావాలని, ముఖ్యంగా రాష్ట్రంలోని గురుకుల, సాంఘిక సంక్షేమ హాస్టల్ కాంపౌండ్



గోడల చుట్టూ ఈ చెట్లే ఉండడం వలన వర్షాకాలం, చలికా లంలో వాటి గాలి పీల్చిన పిల్లలలో శ్వాసకోశ ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున తక్షణమే ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నందున ఈ కోనో కార్పస్ చెట్లను ఇప్పటికైనా ఫారెస్ట్, మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన వెంటనే తొలగింపు ప్రక్రియను చేపట్టి, ఆరోగ్య కరమైన మొక్కలు నాటలని ప్రజలు కోరుతున్నారు. కోనో కార్పస్ చెట్లు ఎవరి పరిసర ప్రాంతాల్లో కనిపించినా తొలగించాలని పలువురు పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

## వర్ధన్నపేటలో ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఆయుష్ డిపార్ట్మెంట్, ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నల్లబెల్లి గ్రామం, వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ చౌరస్తాలోని పాత ఆయుర్వేద వైద్యశాలలో వృద్ధులకు ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆయుష్ ఇంచార్జి వైద్యులు డాక్టర్ మైదం రాజు పాల్గొన్నారు. అనంతరం వృద్ధులకు బిపి, షుగర్, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, అజీర్ణం, అర్ష మొలలు తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, 150 మందికి పైగా ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి సీనియర్ వైద్యాధికారి డాక్టర్ శ్రీలత, వరంగల్ జిల్లా ప్రోగ్రాము ఆఫీసర్ గాదర్ల రాజు, ఫార్మసిస్ట్ లు కిరణ్, శ్రీ లక్ష్మి, సంజయ్, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్ ప్రసాద్, ఆశ కార్యకర్తలు ప్రేమలత, రజిత, పూలమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**పిఎసిఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గడ్డం వెంకటయ్య శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఎసిఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా వెంకటయ్య భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.4వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ రాజేంద్రప్రసాద్, స్వామి, బ్రహ్మచారి, మల్లేష్, బచ్చన్న, చంద్రమొగిలి, ఉదేష్, కారొబార్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట ఆలయ బోర్డు

(మొదటి పేజీ తరువాయి)..



అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా హాస్పిటల్‌కు వెళ్లి, డాక్టర్ల అపాయింట్‌మెంట్, ట్రీట్మెంట్ తీసుకునేలా సదుపాయాలన్నీ ఉండాలని సూచించారు. దేశంలోనే అందరి దృష్టిని ఆకర్షించేలా హైదరాబాద్‌ను మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని దిశా నిర్దేశం చేశారు. సమీక్షా సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఆ శాఖ కమిషనర్ హనుమంతరావు, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిష్టియానా, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియల్‌తో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింగరేణిలో 2,364 మంది క్రమబద్ధీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సింగరేణి కార్మికులకు యాజమాన్యం శుభవార్త చెప్పింది. సింగరేణి కాలరీస్ సంస్థలో పనిచేస్తున్న 2,364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్‌లుగా క్రమబద్ధీకరిస్తున్నట్టు సంస్థ ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. సంస్థలో చేరినప్పటి నుంచి ఏడాదిలో భూగర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు ఒకటి నుంచి వీరిని జనరల్ మజ్దూర్‌లుగా గుర్తించ బోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థలో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లు



(శాశ్వత ఉద్యోగులు)గా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది. క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ కోరారు. సింగరేణిలో ఒకేసారి 2,364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నామన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో రాష్ట్ర సీఎం?

(మొదటి పేజీ తరువాయి)..

సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పౌర సరఫరాలో, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి తో పాటు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్లు పరిధిలోని ఆరు ఎమ్మెల్యేలతో పాటు నల్గొండ ఎమ్మెల్సీ లతో సమావేశం నిర్వహించబడింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
31-08-2024



## అనారోగ్య బాధితునికి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:



మానవసేవే మాధవ సేవ అన్న నానిడినే స్ఫూర్తిగా తీసుకొని నిరుపేదలకు కష్టంవస్తే అండగా నేనున్నానంటూ ఎస్ఆర్ఆర్ అధినేత పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తున్నారని బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన మామిడాల ప్రశాంత్ హైదరాబాద్ లో కండక్టర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్దినెలలుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రికే పరిమితమై ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, వైద్య ఖర్చులు, కుటుంబ పోషణబారంతో, ఖర్చులతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాడని సమాచారం అందిన వెంటనే పరుపాటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధితుడు ప్రశాంత్ ను ఆస్పత్రిలో పరామర్శించి, నేను ఉన్నానంటూ భరోసాను కల్పించి, రూ.12వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి, ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లేతకుల మహేందర్ రెడ్డి, రవీందర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా బాదుడే



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాంనగర్ మణెమ్మ వీధిలోని రెండు కట్టడాలను హైడ్రా యంత్రాంగం కూల్చివేసింది. రోడ్డును ఆక్రమించి నిర్మించారన్న ఆరోపణల నేపథ్యంలో విక్రమ్, సాయియాదవ్‌లకు చెందిన 50 గజాల స్థలంలో ఉన్న ఒక గది, ఎల్లయ్య పేరుతో ఉన్న మూడు అంతస్తుల భవనంలో సగభాగం కూల్చివేశారు. ఈ భవనంలోనే కింద కల్లు కాంపౌండ్ ఉండగా, పై అంతస్తుల్లో వైష్ణ వి బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం ఎనిమిదిన్నర గంటలకే పెద్ద సంఖ్యలో హైడ్రా సిబ్బంది మణెమ్మ వీధికి మూడు బుల్డోజర్లతో చేరుకున్నారు. జిహెచ్ఎంసి సర్కిల్ 15 ఏసిపి దేవేందర్, సెక్షన్ అధికారి హఫీజ్ ల పర్యవేక్షణలో ముందుగా మణెమ్మ వీధి చివర ఉన్న విక్రమ్ యాదవ్ ఇంటిని కూల్చిన హైడ్రా సిబ్బంది అనంతరం వెనుక వైపు ఉన్న కల్లు కాంపౌండ్ రేకుల షెడ్డును కూల్చారు. డ్రిల్ మిషన్లతో వైష్ణవి బార్ మూడు అంతస్తుల స్లాబ్ లను తొలగించారు. ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి బందోబస్తు నిర్వహించగా రాంనగర్ ప్రధాన మార్గంలో వాహనాల రాకపోకలను ట్రాఫిక్ పోలీసులు నియంత్రించారు. రాంనగర్ చౌరస్తాకు సమీపంలో ఉన్న మణెమ్మ వీధి రోడ్డు 24 ఫీట్ల వెడల్పు ఉండగా పెద్ద ఎత్తున ఆక్రమణలు జరిగాయని స్థానికులు కొందరు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం సాయంత్రం బస్తీలో పర్యటించిన ఆయన ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించిన దస్తావేజులు పరిశీలించి వాస్తవ ఆక్రమణలను గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. రెండు విభాగాల అధికారులు గురువారం సర్వే చేసి ఇచ్చిన నివేదికలకు అనుగుణంగా రోడ్డును ఆక్రమించి నిర్మించిన రెండు కట్టడాలను శుక్రవారం హైడ్రా, టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేసారు. అయితే 1966 నుంచి ఇక్కడ నివసిస్తున్నామని, నాలుగు దశాబ్దాల నుంచి ఆస్తిపన్ను కడుతున్నామని బాధితులు విక్రమ్, సాయి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ మొత్తం 485 గజాల స్థలం తమకు ఉందని, రోడ్డు మధ్యలో నిర్మించామని చెపుతున్న ఇంటి పైన పర్మనెంట్ స్టే ఇస్తూ కోర్టు ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, న్యాయస్థానం ఉత్తర్వులను కాదనీ, తమ ఇంటితో పాటు పక్కనే ఉన్న బంగారు మైసమ్మ ఆలయాన్ని సైతం కూల్చి వేశారని ఆందోళన వ్యక్తం చేశారు.

## 60 ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయా మార్గాల్లో కొనసాగుతోన్న 60 ప్రత్యేక రైళ్లను పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. అయితే అక్టోబర్ నుంచి డిసెంబర్ నెలాఖరు వరకు ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగిస్తాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. రానున్న విజయదశమి, దీపావళి, ఛాత్ పూజ పర్వదినాల సందర్భంగా ప్రయాణికుల రద్దీని గమనించి ఈ ప్రత్యేక రైళ్లను పొడిగిస్తున్నట్లు శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. పొడిగించిన రైళ్లలో తెలుగు రాష్ట్రాల్లోని కాచిగూడ నుంచి మధురై, మధురై నుంచి కాచిగూడ, కాచిగూడ నుంచి నాగర్ కోయిల్ , నాగర్ కోయిల్ నుంచి కాచిగూడ , సికింద్రాబాద్ నుంచి రామనాథపురం, రామనాథపురం నుంచి సికింద్రాబాద్, సికింద్రాబాద్ నుంచి కొల్లం, కొల్లం నుంచి సికింద్రాబాద్ డిసెంబర్ వరకు ప్రత్యేక రైళ్ల రాకపోకలు కొనసాగనున్నాయి. అలాగే నర్సాపూర్ నుంచి సికింద్రాబాద్, మచిలీపట్నం నుంచి తిరుపతి, సికింద్రాబాద్ నుంచి అగర్తలా, హైదరాబాద్ నుంచి జైపూర్, హైదరాబాద్ నుంచి గోరఖ్పూర్, తిరుపతి నుంచి షిర్డీ సాయినగర్, తిరుపతి నుంచి అకోలా, అకోలా నుంచి తిరుపతి, తిరుపతి నుంచి కాచిగూడ, సికింద్రాబాద్ నుంచి దానాపూర్, సంత్రాగాచి నుంచి సికింద్రాబాద్, సికింద్రాబాద్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి సికింద్రాబాద్, కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లి, లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్, కాచిగూడ నుంచి తిరుపతి, షాలీమార్ నుంచి సికింద్రాబాద్, హజ్రత్ నిజాముద్దీన్ నుంచి సికింద్రాబాద్‌తో పాటు పలు మార్గాల్లో ఈ ప్రత్యేక రైళ్లు యథావిధిగా నడవనున్నాయి.



# రాయపర్తిలో యూరియా కోసం అన్నదాతల అవస్థలు

- కొరత ఉందని ఉదయం నుంచే బారులు తీరిన రైతులు
- యూరియా కొరత లేదు రైతులు ఆందోళన చెందవద్దు
- మండల వ్యవసాయ అధికారి వీరభద్రం





టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:

పంటల సాగుకు అవసమైన ఎరువులు విత్తనాలు అందు బాటులో ఉంచామంటూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామంటూ సభలు, సమావేశాల్లో పాలకులు, అధికారులు ఊదరగొడుతున్నారని, వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వరంగల్ జిల్లాలోనీ రాయపర్తి మండల కేంద్రంలో ఎరువుల కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇదే అదనుగా ఎరువుల వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, డీఏపీ కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామని మెలిక పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ-పాస్ విధానంలో సిగ్నల్స్ రావడం లేదనే సాకుతో యూరియా ను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ, అక్రమ వ్యాపారానికి తెరలేపారు. వ్యవసాయాధికారుల పర్యవేక్షణ లోపంతో ఫర్టిలైజర్ దుకాణం యజమానులు యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తూ, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తి రెండు బస్తాల 20-20 కాంప్లెక్స్ ఎరువు కొంటేనే మూడు బస్తాల యూరియా ఇస్తానని కొరివిపెడుతున్నారు. అసలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్క యూరియా బస్తా రూ.265లకు విక్రయించాల్సి ఉంది. కానీ ప్రైవేట్ పర్టిలైజర్ నిర్వాహకులు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ, సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని వేడుకున్నారు.

### రాయపర్తి మండల వ్యవసాయ అధికారి వీరభద్రం వివరణ



రైతులతో మాట్లాడుతున్న రాయపర్తి ఏఓ వీరభద్రం

రాయపర్తి మండల ప్రజలు (రైతులు) యూరియా కొరత ఉందనే అపోహలను నమ్మవద్దని అన్నారు. ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఎరువులను సరఫరా చేస్తుందన్నారు. సొసైటీకి వచ్చిన ఎరువులను బయోమెట్రిక్ విధానం ద్వారా ప్రతి రైతుకు అందిస్తున్నామని తెలిపారు. రైతులు యూరియా కొరత ఉందని ఒకేసారి భారీసంఖ్యలో వచ్చి, ఇబ్బందులు పడవద్దని అన్నారు. ప్రభుత్వం ప్రతి రైతుకు ఎరువులు అందేలా చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన యూరియా బస్తాలు ప్రైవేట్ పర్టిలైజర్ షాపులకు అక్రమంగా తరలిస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదు. వాటిని నేరుగా రైతులకే పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా అధిక ధరలకు ఎరువులను అమ్మినా, వేరే పెస్టిసైడ్స్, ఎరువులను కొంటేనే యూరియా బస్తాలు ఇస్తామని చెప్పినా, వెంటనే రైతు సోదరులు మా దృష్టికి తీసుకువచ్చి, ఫిర్యాదు చేయాలని కోరారు. తప్పకుండా అలాంటి వారిపై చర్యలు తీసుకుని, వారి లైసెన్సులను రద్దు చేస్తామని రాయపర్తి మండల వ్యవసాయ అధికారి వీరభద్రం తెలిపారు.

# బెల్ట్ షాపులు ఫుల్.. పేదోడి బతుకులు నిల్..

- పట్టించుకోని అధికారులు
- జిఎంపీఎస్ మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:



జిఎంపీఎస్ మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు



హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం (జిఎంపీఎస్) మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేసి, మాట్లాడుతూ.... ఐనవోలు మండల కేంద్రము, వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. బెల్ట్ షాపులు ఫుల్.... పేదోడి బతుకులు నిల్.... అన్నవిదంగా అక్రమ మద్యం అమ్మకాలు కొనసాగుతూ మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా ఉందన్నారు. అబ్కారి డిపార్ట్మెంట్ అధికారులు చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారని అన్నారు. సామాన్యుడు రోజు మొత్తం కష్టం చేసి వచ్చిన రూపాయలను తాగుడుకే ఖర్చు చేసి, మద్యానికి బానిసై, అప్పుల పాలవుతూ, అనారోగ్యానికి గురై, ఆర్థిక ఇబ్బందులతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువకులు మద్యానికి బానిసై వారి భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. అక్రమ మద్యం వ్యాపారులు సమయంతో సంబంధం లేకుండా 24 గంటలు మద్యం అమ్మకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. దయచేసి ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం స్పందించి, బెల్టు షాపులను నియంత్రించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆబ్కారీశాఖ అధికారులకు, పాలకులకు విజ్ఞప్తి చేశారు. ఇది ఇలాగే కొనసాగితే మహిళా సంఘాలు సంఘటితంగా ఏకమై, బెల్టు షాపులపై దాడులు చేయాల్సి వస్తుందని, గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు కూడా స్పందించాలని కోరారు.

# 2029లోనూ మేమే..

న్యూఢిల్లీ: రికార్డు స్థాయిలో వరుసగా నాలుగవ విడ త 2029లో అధికారంలోకి తిరిగి వస్తానని ప్రధాని నరేంద్ర మోడీ శు క్రవారం ధీమా వ్యక్తం చేశారు. ప్ర ధాని మోడీ తన విమర్శకులకు ఆవిధంగా జవాబు చెప్పారు. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సొంతంగా ఆధిక్యం సాధించకపోవ డంతో తన ప్ర తిభ మసక బారిందని రాజకీయ పండితులు కొంద రు వ్యాఖ్యానించిన నేపథ్యంలో ప్రధాని మోడీ ఫిన్‌టెక్ పరిశ్రమ అధినేతల సమావేశంలో ప్రసంగిస్తూ, 2029లో వారి పదవ వార్షిక కార్యక్రమంలోనూ పా ల్గొంటానని చెప్పారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సొంతంగా మెజారిటీ సాధించింది. కా నీ, 2024 ఎన్నికల్లో పార్టీకి సొంతంగా ఆధిక్యం సా ధించేందుకు కావలసిన 272 మంది ఎంపిలు గెలవలేదు. దానితో ప్రభుత్వం ఎన్‌డిఎలోని ఇతర భాగస్వామ్య పక్షాల మద్దతుపై ఆధారపడుతోంది. తదుపరి సార్వత్రిక ఎన్నికలు 2029 ఏప్రిల్‌మేలో జరగవలసి ఉన్నాయి. 'ఇది గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ ఐదవ ఎడిషన్. నేను పదవ ఎడిషన్‌లోనూ వస్తాను' అని మోడీ చెప్పారు. వార్షిక సదస్సు 2020లో మొదలైం ది. పదవ ఎడిషన్ 2029లో జరుగుతుంది. ప్రధాని మోడీ ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ, భార త ఫిన్‌టెక్ పురోగతిపై అనేక మంది భయాందోళన లు వ్యక్తం చేశారని, గ్రామాలకు ఇంటర్నెట్ కనెక్షన్, విద్యుత్ కనెక్షన్ ఉండవని ఆరోపించారు. 'విజ్ఞాన దేవత సరస్వతీ మాత విజ్ఞత గరపుతుండగా, స్వ యం ప్రకటిత నిపుణులు కొందరు అప్పుడే సందేహాలు లేవనెత్తుతున్నారు. ఫిన్‌టెక్ విప్లవం ఎలా సంభవిస్తుందని వారు ప్రశ్నించారు%ఽ% నా వంటి ఒక 'చాయివాలా' ఒకరిని కూడా వారు ప్రశ్నిస్తుంటారు' అని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ కేవలం ఒక దశాబ్దంలో భారత్ గణనీయమైన పరివర్తనను చూసిందని మోడీ చెప్పారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066